RNI : TGTEL/25/A1015

# నేటి సత్యం

రంగారెడ్డి: ఎడిటర్ : టి రామకృష్ణ సంపుటి : 01 సంచిక : 145 శనివారం 14-6-2025 పేజీలు : 08

విలేకరులు కావలెను

నేటి సత్యం పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669

# ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్య

- పిల్లలకు భాషాపరిజ్ఞానంతోపాటు నైపుణ్యాలు నేర్పించాలి
- అన్ని పాఠశాల్లో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండాలి
- ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభం
- ప్రతి లే అవుట్‌లో పాఠశాలకు స్థలం కేటాయించాలి
- దేస్కాలర్స్‌కూ గురుకుల సదుపాయాలు కల్పించే అంశంపై అధ్యయనం చేయాలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## విద్యాశాఖ సమీక్షాసమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపే తమ లక్ష్యం అని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలని%ా% ఇందుకు అవసరమైన మౌలిక వసతులు, ఉపాధ్యాయులకు శి క్షణ, ఇతర సదుపాయాల కల్పనకు ఎంత వ్య యమైనా వెనుకాడేది లేదని సిఎం స్పష్టం చేశా రు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో 20 మంది కన్నా ఎక్కువ పిల్లలు ఉన్న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. పాఠశాలలు పు నః ప్రారంభమైన నేపథ్యంలో ఐసిసిసిలో విద్యాశాఖ అధికారులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో బోధన ప్రమాణాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు సూచించారు.

2



# లై డిటెక్టర్ టెస్ట్ కు సిఎం సిద్ధమా?

- ఓటుకు నోటు కేసులో ఎసిబి విచారణను ఎదుర్కొంటున్న సిఎంలై డిటెక్టర్ పరీక్షకు రావాలి ఫార్ములాఈ కేసులో నేను
- అందుకు సిద్ధం న్యాయమూర్తి సమక్షంలో పరీక్ష పెడదాం
- దోషులెవరో, నిర్దోషులెవరో ప్రజలే తేలుస్తారు బిఆర్ఎస్ వర్కింగ్
- ప్రెసిడెంట్ కెటిఆర్ సవాల్

# స్థానిక సమరంపై పది రోజుల్లో స్పష్టత

-తొలుత సర్పంచ్ ఎన్నికలు.. ఆతరువాతే ఎంపిటిసి, జడ్‌పిటిసి
-ఎన్నికలు పార్టీశ్రేణులు సిద్ధంగాఉండాలి
-కాంగ్రెస్ కార్యకర్తలసమావేశంలో మంత్రి సీతక్క



హైదరాబాద్ : రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలపై వారం, పది రోజుల్లో ఒక స్పష్టత వస్తుందని పంచాయతీరాజ్, గ్రా మీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పార్టీ శ్రేణులంతా సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్‌లో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల అంతర్గత సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఉమ్మడి కొత్తగూడ, గంగారం మండల్లాలో త్వరలో జరిగే సర్పం చ్, జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో మనమే గెలవాలనీ దిశా నిర్దేశం చేశారు. మొదటగా సర్పంచ్, ఆ తర్వాత ఎంపీటీసీ,

మిగతా 2లో

# రాష్ట్రంలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు



నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్ర వెల్లడించింది. శనివారం రాష్ట్రంలోని నిర్మల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణ పేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్క కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని,ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. దీంతో పాటు మరో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఉరుములు, పిడుగులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల మేరకు ఈదురు గాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. ఈమేరకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.



# 25లోగా 'రైతు భరోసా' జమ

హైదరాబాద్ :రాష్ట్రంలోని రైతులందరికీ ఈనె ల 25 వ తేదీలోగా రైతు భరోసా సాయాన్ని జమ చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. నా ట్లకు ముందే వ్యవసాయ పెట్టుబడికి ఉపయోగపడే విధంగా భరో సా నిధులను జమ చేస్తామన్నారు. శు క్రవారం మంత్రి జిల్లాలోని రఘునాథపాలెం మండలంలో పాత్రికేయులతో మాట్లాడుతూ.. రైతు భరోసాను భూ కమతాల ప్రకారం మూడు రకాలుగా అందజేస్తామని అన్నారు. 10 ఎకరాల లోపు రైతులు 98.9 శాతం ఉం డగా, ఐదు ఎకరాల లోపు రైతులు 87.5 శాతం ఉన్నారని అన్నా రు. సీసిలింగ్ ల్యాండ్ సమయంలో మూడు కమతాలు అంటే 54 ఎకరాలు, 27 ఎకరాలు, 18 ఎకరాలుగా విభజించారని, దాని ప్ర కారమే సాయం అందుతుందని అన్నారు. తొలి విడతగా ప్రతి రైతు కి రూ.ఆరు వేల చొప్పున సాయం చేస్తామన్నారు.వ్యవసాయ

మిగతా 2లో

# విమాన ప్రమాదంపై కీలక అప్‌డేట్.. బ్లాక్‌బాక్స్ లభ్యం




అహ్మదాబాద్ విమానం ప్రమాదంపై కీలక అప్‌డేట్ వచ్చింది. ప్రమాదానికి గురైన విమాన బ్లాక్‌బాక్స్ లభ్యమైంది. భవన శిథిలాల నుంచి దీన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎఎఐబి) అధికారులు వెల్లడించారు. ప్రతి కమర్షియల్ విమానంలో రెండు బాక్స్‌లు ఉంటాయి. ఒకటి ఫ్లైట్ డేటాను రికార్డ్ చేయగా.. మరొకటి కాక్‌పిట్ వాయిస్‌ని రికార్డు చేస్తుంది. విమానానికి ప్రమాదం వాటిల్లినప్పుడు, ఆ అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ.. 'మేడే' అనే సందేశాన్ని సమీప ఎటిసికి పంపుతారు. వీటితో పాటు పైలట్ %-% కో పైలట్ సంభాషణలు డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్(డిఎఫ్‌డిఆర్)లో రికార్డవుతాయి.

మిగతా 2లో




# ఛార్జీల పోరులో భద్రతపై రాజీ

న్యూఢిల్లీ : ప్రయాణీకులను ఆకట్టుకునేందుకు ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి సంస్థలు తరచు ధరలు తగ్గించడమో, ఆఫర్లు ఇవ్వడమో మనదేశంలో సాధారణంగా జరిగేదే. తరచు విమానాల్లో ప్ర యాణించే వారందరికీ ఇది తెలుసు. ఆ సంస్థలు టికెట్ చార్జీలపై డిస్కౌంట్లు ఆఫర్ చేయడం ద్వా రా ఒక సంస్థ విమానంలో ప్రయాణించే వారిని మరో సంస్థ తమవైపు ఆకట్టుకునే ప్రయత్నాలు చే స్తూ ఉంటుంది. ఏ సంస్థ విమాన టికెట్లు

మిగతా 2లో

# అణు ఒప్పందం చేసుకోకపోతే పెను విధ్వంసం తప్పదు



మరింత జాప్యం చేయకుండా తక్షణమే అణుఒప్పందం కుదుర్చుకోవాలని ఇరాన్ కు అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ బెదిరింపుతో కూడిన హెచ్చరిక చేశారు. ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఇరాన్ అణుశక్తి కేంద్రాలపై దాడులకు తెగబడి, సీనియర్ సైనికాధికారులను, శాస్త్రవేత్తలను హతమార్చిన కొద్ది గంటలలోనే ట్రంప్ ఇరాన్ కు ఈ హెచ్చరిక చేశారు. ఇజ్రాయెల్ దాడులు, ప్రతీకారంగా ఇరాన్ డ్రోన్ ల దాడులతో పశ్చిమాసియాలో మళ్లీ తీవ్ర ఉద్రిక్తతలు తలెత్తాయి. ఇరాన్ తక్షణమే అణు ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు అంగీకరించని పక్షంలో ఈ సారిదాడులు మరింత ఉధృతంగా సాగుతాయని ట్రంప్‌స్పష్టం చేశారు. ఒప్పందం కుదుర్చుకునేందుకు ఇరాన్ కు తాను మళ్లీ ఛాన్స్ మీద ఛాన్స్ ఇస్తున్నానని అని ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ట్రూత్ లో తెలిపారు.ఇపాన్ ఇప్పటికే చాలా ఆలస్యం

మిగితా 2లో

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శనివారం 14 జూన్ 2025

# ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్య

విద్యార్థులకు భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణాల పెంపునకు వీలుగా విద్యా వ్యవస్థను మార్పు చేయాలని సిఎం సూచించారు. హైస్కూల్ స్థాయి నుంచే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తే భవిష్యత్తులో వారు తమకు ఇష్టమైన రంగంలో రాణించే అవకాశం ఉంటుందని సిఎం అభిప్రాయపడ్డారు.తెలంగాణలో పట్టణీకరణ వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యాశాఖ పురపాలక శాఖతో సమన్వయం చేసుకొని హెచ్ఎండిఏ, మున్సిపల్ లే అవుట్లలో సామాజిక వసతుల కోసం గుర్తించిన స్థలాల్లో పాఠశాలలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి న్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ..ఇలా వివిధ విభాగాల కింద ఇంటర్మీడియేట్ వరకు ఉన్న వివిధ విద్యా సంస్థలను హేతుబద్ధీకరించి ప్రతి పాఠశాలలో నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులు ఉండేలా చూడాలని సిఎం అధికారులను ఆదేశించారు. నాణ్యమైన భోజనం, యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు అందిస్తుండడంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు గురుకులాల వైపు మొగ్గు చూపుతున్నారని.. డే స్కాలర్స్‌కు ఆ పాఠశాలల్లోనే అవన్నీ అందించే విషయంపై అధ్యయనం చేయాలని అధికారులకు సిఎం సూచించారు. పిల్లలకు కుటుంబం, సమాజం ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు కుటుంబం, సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేసేలా కౌన్సెలింగ్ ఇప్పిస్తే వారు మానసికంగా దృఢంగా తయారవడంతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా రాణిస్తారని అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, సిఎం కార్యదర్శి మాణిక్ రాజ్, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, కళాశాల విద్య కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నరసింహారెడ్డి పాల్గొన్నారు.ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు ప్రారంభిస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సిఎం విద్యాశాఖపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలని తెలిపారు. విద్యార్థులకు (%హ్‌బఒవత్ం%) భాషా పరిజ్ఞానంతో పాటు నైపుణ్యాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. లేఅవుట్లలో ప్రజల అవసరాల కోసం కోటాయించిన స్థలాల్లో బడులు నిర్మించాలని ఆదేశించారు. గురుకులాల తరహాలో సౌకర్యాల కల్పనపై అధ్యయనం చేయాలని సూచించారు. డేస్కాలర్లకూ భోజనం, యూనిఫామ్, పుస్తకాల సరఫరాపై అధ్యయనం చేయాలని పేర్కొన్నారు. పిల్లలకు కుటుంబం, సమాజంపై బాధ్యత తెలిసేలా కౌన్సిలింగ్ ఇప్పించాలని స్పష్టం చేశారు.

# ఛార్జీల పోరులో భద్రతపై రాజీ

కాస్త చౌకగా లభిస్తాయి. ఎవరు తరచు డిస్కౌంట్‌లు ఇ స్తారు అని చూసి ఆయా సంస్థలను ఇష్టపడే వా రు ఉన్నారు. ఇంతవరకూ బాగానే ఉన్నా, ఒక పాయింట్ కంటే ఎక్కువ డిస్కౌంట్ ఇచ్చే విమా న సంస్థలు వారి భద్రతపై రాజీ పడుతుందని వా రికి తెలుసా ? బహుశా తెలిసి ఉండకపోవచ్చు. విమానయాన నిపుణులు డిస్కౌంట్ల టికెట్ల పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ప్రయాణీకుల ను ఆకర్షించడానికి విమానయాన సంస్థలు చేస్తు న్న ప్రయత్నం. దీని వల్ల ఇతర అంశాలపై ప్రభా వం ఉంటుందని వారు అంటున్నారు.
విమానం లో ప్రయాణికుల నుంచి విమానాల నిర్వహణ వ రకూ అన్నివిషయాలు నిరంతరం ఈచౌక చార్జీల వల్ల ప్రభావానికి లోనవుతున్నాయి.ప్రయాణికులు చెల్లించే టికెట్ చార్జీ లు వయిబిలిటీ స్థాయి కంటే తక్కువగా ఉంటే, భారీ సిబ్బందికి అయ్యే ఖర్చులు, విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేసేందుకు అయ్యే ఖర్చులు పెరిగితే వచ్చే నష్టాలను భరించేందుకు ఎవరు ఇష్టపడతారు. కానీ, ఎవరికీ ఆ విషయం ఆలోచించే సమయమే లేదు. విమానాల నిర్వహణ విషయంలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఏ) కనీస ప్రొటోకాల్ కచ్చితంగా పాటిస్తోందా.? అదే జరిగి తే, ఎయిర్ ఇండియా కు చెందిన 200 పైగా విమానాల భద్రత ఆడిటింగ్ కు అథారిటీ ఇప్పుడు ఎందుకు ఆదేశించిం ది? గురువారంనాడు అహ్మదాబాద్‌లో జరిగిన అత్యంత దారుణమైన విమా న ప్రమాదం త ర్వాత ఈ అంశం తీవ్ర చర్చనీయాంశం అయిం ది. ప్రమాదంలో మృతుల సంఖ్య 300 వరకూ ఉంటోంది. ఇప్పటికీ లెక్కిస్తున్నారు. ఈ ప్రమా దం దేశాన్ని, మొత్తం ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రయాణికులను దిగ్భ్రమలో ముంచివేసింది. ఇప్పుడు మన విమాన భద్రతను ప్రభావితం చేసే ప్రతి అంశాన్ని పరిశీలిద్దాం. చార్జీల విషయంలో పోటా పోటీ విమానయాన సంస్థలు ఖర్చులను తగ్గించుకోవడానికి ప్రోత్సహించవచ్చు.
అయితే భద్రతా చర్యలతో సహా విమానాల భద్రత విషయంలో సంస్థలు రాజీ పడేందుకు దారితీస్తుందని చెప్పేందుకు ఖచ్చితంగా ఎలాంటి ఆధారాలు లేవు. అయితే, ఆ అవకాశం ఉంది. ఆ విషయాన్ని క్షుణ్ణంగా పరిశించాల్సిన అవసరం ఉంది.అలాంటివి ఏమీ లేకుండా కచ్చితంగా మా విమానాల మెయింటెనెన్స్ చాలా కచ్చితంగా ఉంటుందని చెప్పడానికి వీలు లేదు. విమానాల నిర్వహణలో నిర్దిష్ట నాణ్యత ప్రమాణాలు ఆయా విమానయాన సంస్థను బట్టి, నిర్వహణ సంస్థను బట్టి , విమానం మోడల్ బట్టి, ఒక్కో విధంగా ఉంటుంది. అయితే విమాన నిర్వహణ సాధారణంగా చాలా ఖర్చుతో కూడిన విషయం. క్లిష్టమైన ప్రక్రియ. భద్రతతో పాటు రాజీ లేకుండా అన్ని అంశాల విషయంలో దృష్టి పెట్టాల్సి ఉంటుంది. విమాన నిర్వహణ విషయంలో అమెరికాలోని ఎఫ్ఏఏ, లేదా యూరప్ లోని ఇఏఎస్ ఏ వంటి విమానయాన సంస్థల అధికారులు కఠినంగా వ్యవహరిస్తారు. అన్ని కంట్రోల్ చేస్తారు. కచ్చితంగా ప్రమాణాలను పాటించబడుతున్నాయని నిర్ధారిస్తారు. ప్రభావ వంతమైన నిర్వహణ లో క్రమం తప్పకుండా తనిఖీలు చేస్తారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. సమస్యలు తలెత్తకముందే దానిని నిరోధానికి చర్యలు తీసుకుంటారు. సకాలంలో మరమ్మతులు చేస్తారు.
ఎయిర్ క్రాఫ్ట్ నిర్వహణ నిపుణులైన ఇంజనీర్లు (ఏఎంఇలు) తమ ఉద్యోగాలను సమర్ధవంతంగా నిర్వహించడానికి విస్తృతమైన శిక్షణ, సర్టిఫికేషన్ అవసరం. సాంకేతిక రంగంలో పురోగతి–విమాన నిర్వహణ సామర్థ్యం, విశ్వసనీయత మెరుగు పరచేందుకు , ప్రివెంటివ్ మెయింటెనెన్స్ , డేటా ఎనలిస్టిక్ వంటి కొత్త సాంకేతిక విజ్ఞానాన్ని అమలు చేస్తున్నారు. ఆర్థిక పరిణనలు–విమాన నిర్వహణ ఖర్చు, డౌన్ టైమ్ తో సహా కచ్చితంగా, గణనీయంగా ఉంటుంది. ఇది విమానయాన సంస్థ ఖర్చును విశ్వసనీయతతో బ్యాలెన్స్ చేసే విధంగాఒత్తిడి తెచ్చే లా ఉంటుంది. మొత్తం మీద ప్రపంచవ్యాప్తంగా విమానయాన పరిశ్రమ నిరంతరం అభివృద్ధి చెందుతోంది. నిపుణులైన సమర్థులైన ఏఎంఇ లకు డిమాండ్ పెరుగుతోంది. విమానాల భద్రత, సామర్థ్యం మెరుగు పరచడంపై దృష్టి మరింత పెరుగుతోంది. డౌన్ టైమ్ , సంక్లిష్టమైన అంశాలు, పెద్ద డేటాసెట్ ల నిర్వహణ వంటి అంశాల్లో కొన్ని చిన్నచిన్న సవాళ్లు మిగిలినా, విమానయాన సంస్థలు నిర్వాహక ప్రొవైడర్లు విమానాల మెయింటెనెన్స్ మెరుగు పరచేందుకు కొత్త సాంకేతిక అంశాల పైనా, మెరుగైన పద్ధతులలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధమవుతున్నారు.

# లై డిటెక్టర్ టెస్ట్ కు సిఎం సిద్ధమా?

హైదరాబాద్ : తన పరిపాలన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందు కు, పరిపాలన చేతకాని సిఎం రేవంత్‌రెడ్డి నో టీసుల పేరుతో నాటకాలు ఆడుతున్నాడని బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, ప్రభుత్వాన్ని నడపడం చేతకాని జోకర్ ముఖ్యమం త్రి ప్రజల దృష్టి మరల్చేందుకు పూటకో వేషం వేస్తున్నారంటూ ఘాటు విమర్శలు చేశారు. రోజుకో కుట్ర చేస్తున్నారనీ, కానీ ఈ చిల్లర చే ష్టలు,పనికిరాని డ్రామాలతో ప్రతినిత్యం తెలంగాణ ప్రజల గొంతుకై పోరాడుతున్న తమను అడ్డుకోలేరని ఈ సిఎం, ఈ వైఫల్యాల కాం గ్రెస్ సర్కారు గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. ఫార్ములా ఈ రేసు నిర్వహణ కోసం గ త బిఆర్ఎస్ ప్రభుత్వం హెచ్ఎండిఏ అధికారి క బ్యాంకు ఖాతా నుంచి పారదర్శకంగా, సా ధికారికంగా పంపిన 44 కోట్ల రూపాయలు ఇప్పటికీ ఫార్ములా ఈ సంస్థ అకౌంట్‌లోనే ఉన్నా, వాటిని వెనక్కి రప్పించడం చేతకాని ముఖ్యమంత్రి మరోసారి ఎసిబి నోటీసులు తనకు శుక్రవారం పంపించాడని కెటిఆర్ వెల్లడించారు. హైదరాబాద్ నగరానికి తెలంగాణకు ఎంతగానో పేరు తీసుకువచ్చిన ఫార్ములా ఈ రేసును అర్థాంతరంగా రాజకీయ దురుద్దేశంతో రద్దు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఫార్ములా ఈ సంస్థ వద్ద ఉన్న 44 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెనక్కి తీసుకువచ్చే ప్రయత్నం ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టి, నోటీసుల పేరుతో ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకునేందుకు కుట్ర చేశారన్నారు.తనకు ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చిన, విచారణ పేరుతో సాగదీసినా ఫార్ములా ఈ అంశం సంపూర్ణ పారదర్శకంగా జరిగిందని, ఈ విషయం అందరికీ తెలుసు అని పేర్కొన్నారు. శుక్రవారం తాజాగా మరోసారి ఇదే అంశంలో ఎసిబి తనకు నోటీసు ఇచ్చిందని తెలిపిన కెటిఆర్, చట్టాలను గౌరవించే పౌరుడిగా, తప్పకుండా సోమవారం ఉదయం 10 గంటలకు ఎసిబి విచారణకు హాజరవడంతోపాటు.. విచారణకు అన్నివిధాలుగా సహకరిస్తానని తెలిపారు. పదేళ్ల క్రితం నోటుకు ఓటు కుంభకోణంలో నోట్లకట్టలున్న

నల్లబ్యాగుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ రేవంత్ రెడ్డి కేసు కూడా ఇదే ఎసిబి పరిధిలో పెండింగ్‌లో ఉన్న విషయాన్ని కెటిఆర్ గుర్తు చేశారు. ఇద్దరిపై కూడా ఎసిబి కేసులున్న నేపథ్యంలో.. ఇద్దరిలో దోషులెవరో, నిర్దోషులెవరో తేల్చేందుకు జడ్జి సమక్షంలో లైవ్ టెలివిజన్ సాక్షిగా లై డిటెక్టర్ టెస్టును ఎదుర్కొనే దమ్ము, ధైర్యం ముఖ్యమంత్రికి ఉన్నదా..? అంటూ సవాలు విసిరారు. లై డిటెక్టర్ టెస్టుకు తాను సిద్ధం, రేవంత్ రెడ్డి సిద్ధమా..? అంటూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల సాక్షిగా కెటిఆర్ ప్రశ్నించారు.

# విమాన ప్రమాదంపై కీలక అప్‌డేట్.. బ్లాక్‌బాక్స్ లభ్యం

దాన్నే బ్లాక్ బాక్స అంటారని ఎఐబి అధికారులు వివరించారు.బ్లాక్‌బాక్స్ (%దీశ్రీఖ఻ని దీశీఇ%) లభ్యం కావడంతో దర్యాప్తును మరింత ముమ్మరం చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. ఈ దర్యాప్తులో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది సిబ్బంది కూడా పౌరవిమానయాన శాఖ బృందంలో కలిసి పాల్గొంటున్నారని తెలిపారు. కాగా, గురువారం అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం ఘోర ప్రమాదానికి (%ళీశ్రీఅస్త్రష్ట్ర జత్మీఖంష్ట్ర%) గురైన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఒక ప్రయాణికుడు మినహా విమానంలో ఉన్న అందరూ ప్రాణాలు కోల్పోయారు. ఇప్పుడు విమానం బ్లాక్‌బాక్స్ లభ్యం కావడంతో ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలుసుకునే అవకాశం ఉంది.అహ్మదాబాద్ విమానం ప్రమాదంపై కీలక అప్‌డేట్ వచ్చింది. ప్రమాదానికి గురైన విమాన బ్లాక్‌బాక్స్ లభ్యమైంది. భవన శిథిలాల నుంచి దీన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎఎఐబి) అధికారులు వెల్లడించారు. ప్రతి కమర్షియల్ విమానంలో రెండు బాక్సలు ఉంటాయి. ఒకటి ఫ్లైట్ డేటాను రికార్డ్ చేయగా.. మరొకటి కాక్‌పిట్ వాయిస్‌ని రికార్డు చేస్తుంది. విమానానికి ప్రమాదం వాటిల్లినప్పుడు, ఆ అత్యవసర పరిస్థితిని తెలియజేస్తూ.. 'మేడే' అనే సందేశాన్ని సమీప ఏటిసికి పంపుతారు. వీటితో పాటు పైలట్ %–% కో పైలట్ సంభాషణలు డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్(డిఎఫ్‌డిఆర్)లో రికార్డవుతాయి. దాన్నే బ్లాక్ బాక్స్ అంటారని ఎఐబి అధికారులు వివరించారు.బ్లాక్‌బాక్స్ (%దీశ్రీఖ఻ని దీశీఇ%) లభ్యం కావడంతో దర్యాప్తును మరింత ముమ్మరం చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. ఈ దర్యాప్తులో రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన 40 మంది సిబ్బంది కూడా పౌరవిమానయాన శాఖ బృందంలో కలిసి పాల్గొంటున్నారని తెలిపారు. కాగా, గురువారం అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం ఘోర ప్రమాదానికి (%ళీశ్రీఅస్త్రష్ట్ర జత్మీఖంష్ట్ర%) గురైన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో ఒక ప్రయాణికుడు మినహా విమానంలో ఉన్న అందరూ ప్రాణాలు కోల్పోయారు. ఇప్పుడు విమానం బ్లాక్‌బాక్స్ లభ్యం కావడంతో ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు తెలుసుకునే అవకాశం ఉంది.ఘోర ప్రమాదపు బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్‌బాక్స్ లభ్యమైంది. ప్రమాద కారణాలను తెలుసుకునేందుకు ఈ బ్లాక్‌బాక్స్ అత్యంత కీలకం అవుతుంది. అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బ యలుదేరిన కొద్ది నిమిషాలకే పతనం అయిన ఈ వి మానం బ్లాక్‌బాక్స్ ఇప్పుడు ఇక్కడ తాను ఢీకొన్న భ వనంపై కప్పు నుంచి లభ్యం అయిన విషయాన్ని అధికారులు శుక్రవారం వెల్లడించారు. దీనితో విమాన ప్ర మాదంపై దర్యాప్తు మరింత వేగవంతం అవుతుంది. అనుకోని దుర్ఘటనలు విమానాల్లో సంభవించినప్పుడు లోపల అంతిమక్షణాలలో పరిస్థితిని ఈ బ్లాక్‌బాక్స్ రి కార్డు చేస్తుంది. పేలుళ్ల, పగుళ్ల నుంచి భద్రంగా ఈ పె ట్టె నిర్మితం అయి



ఉంటుంది. విమానపు తోక వద్ద ఈ బ్లాక్‌బాక్స్‌ను కనుగొన్నారు. విమాన ప్రమాదాల ద ర్యాప్తు సంస్థ (ఎఎఐబి) బృందం తనిఖీలలో ఈ బ్లాక్‌బాక్స్‌ను రెసిడెన్స్ డాక్టర్ల హాస్టల్ బిల్డింగ్‌పై పడి ఉం డగా గుర్తించారు. దీనితో అధికారులలో టెన్షన్ తగ్గిం ది. ఈ బాక్స్ దొరికిన విషయాన్ని వెంటనే కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వశాఖ అధికారులకు ఎఎఐబి టీం నిర్వాహకులు తెలిపారు. ఈ పరిణామంతో ద ర్యాప్తు వేగిరపర్చేందుకు వీలేర్పడుతుందని ఆ తరువా త మంత్రి రామ్మోహన నాయుడు మీడియాకు తెలిపా రు. ఈ బ్లాక్‌బాక్స్‌ను ఫ్లెయిట్ డేటా రికార్డర్ అని వ్యవహరిస్తారు. ప్రమాదం తరువాత 28 గంటలకు దీనిని కనుగొన్నారు. బ్లాక్‌బాక్స్ రికవరి తరువాత దీనిని క్షు ణ్ణంగా సంబంధిత నిపుణులు తనిఖీ చేస్తారు. ఇం దులో రికార్డు అయిన విషయాలకు అనుగుణంగా దర్యాప్తు సాగుతుందని అధికారులు తెలిపారు. ఇప్పటికే ప్రమాద స్థలి వద్దకు గుజరాత్ ప్రభుత్వ ఆధీనంలో వివిధ విభాగాలలో పనిచేసే 40 మందికి పైగా ఉద్యోగులు ఇప్పుడు ఇక్కడ సహాయక చర్యలు సాగుతున్న వైమానిక శాఖ సిబ్బందికి తోడుగా వచ్చి నిలిచారు. పలు పనులలో పాల్గొంటున్నారు . ప్లేన్లలో భ ద్రపరిచే ఉండే బ్లాక్‌బాక్స్‌లలో రెండు ముఖ్య భా గాలు ఉంటాయి. ఒకటి ఫ్లెయిట్ డేటా రికార్డర్ ( ఎఫ్‌డిఆర్).రెండోది కాక్‌పిట్‌వాయిస్ రికార్డర్ (సివిఆర్ ). విపత్కర పరిస్థితుల మధ్య పైలట్ ఇతర విమాన సి బ్బంది సంభాషణ, వారు తెలిపిన వివరాలు ఇందులో నిక్షిప్తం అవుతాయి. ఇవి చెక్కుచెదరకుడా ఉంటాయి. ఎఫ్‌డిఆర్‌తో విమానంలో తలెత్తిన తుది క్షణపు సాంకేతిక సమస్యలు, సవరించుకోవడానికి వీల్లేని క్లిష్టతల విషయాలు పొందుపర్చి ఉంటాయి. ఇక ఇద్దరు పైలట్ల తుది మాటలు సివిఆర్‌లో నిక్షిప్తం అవుతాయి.ఇవి ప్రమాద కారణాల విశ్లేషణకు ఉపయోగపడుతాయని అధికారులు తెలిపారు. సాధారణంగా బ్లాక్‌బాక్స్‌ను ప్లేన్ చివరి భాగంలో అమర్చి ఉంచుతారు. విమానం ఎప్పుడూ దాని అబిముఖం వైపు కూలిపోతుంది. బ్లాక్‌బాక్స్ వెనుక వైపు ఉండటం , ఇది దుర్భేధ్యం కావడతో ఇందులో అన్ని విషయాలు పదిలపర్చుకుని ఉంటాయి. అత్యంత వేడిమి అంటే దాదాపు 1,100 సెంటీగ్రేడ్‌ల వేడిని కూడా తట్టుకుని ఇందులో సమాచారం కనీసం గంట వరకూ భద్రంగా ఉంటుంది. బ్లాక్‌బాక్స్ కాకుండా విమానంలో ఉండే డిజిటల్ వీడియో రికార్డర్ (డివిఆర్) కూడా దర్యాప్తునకు సహకరిస్తుంది. విమానంలోని పలు సిసికెమెరాలలో అంతిమ దశలలో నెలకొన్న పరిస్థితి ఈ పరికరంలో భద్రపర్చి ఉండేలా అమరికలు ఉంటాయి. కాక్‌పిట్, క్యాబిన్‌లలోని పరిణామాలను, పరిస్థితులను సరైన రీతిలో అంచనావేసేందుకు ఈ ఏర్పాటు దోహదం చేస్తుంది. దీనితో దర్యాప్తు క్రమంలో సంబంధిత దృశ్య రూప వీడియోలు ద్వారా పలు కీలక విషయాలు, ప్రత్యేకించి విమానంలో విపత్కర పరిస్థితుల్లో ఏమి జరిగింది? ఎందుకు జరిగింది? అనేది తేల్చుకోవడానికి వీలేర్పడుతుంది.పూర్తి స్థాయి దర్యాప్తుతోనే ప్రమాద కారణాల నిర్ధారణ : నిపుణులుఏదైనా విమాన ప్రమాదం జరిగినప్పుడు కారణాలు పూర్తి స్థాయి దర్యాప్తు క్రమంలో కానీ వెలుగులోకి రావని వైమానిక విషయాల నిపుణులు తెలిపారు. ముందుగా ప్రాథమిక స్థాయిలో కొన్ని కారణాలను విశ్లేషించుకోవడం జరుగుతుంది. అయితే సమగ్ర దర్యాప్తు తరువాతనే ఖచ్చిత రీతిలో ప్రమాద లోగుట్టును నిర్ధారించుకునేందుకు వీలవుతుంది. కారణాలు ఏమై ఉంటాయనేది వెంటనే చెప్పడం కష్టం అని, గగనతలంలో లేదా విమానంలో తలెత్తే పరిణామాలు పూర్తి స్థాయి దర్యాప్తు తరువాతనే నిర్ధారితం అవుతాయని వివరించారు. బుధవారం ప్రమాదానికి గురై, భారీ సంఖ్యలో ప్రాణ నష్టానికి దారితీసిన విమానం ఉదంతంపై నిపుణులు శుక్రవారం స్పందించారు. ఇక ఇప్పటి డ్రీమ్‌లైనర్ విమానం చరిత్ర పరిశీలిస్తే కొన్ని వివాదాస్పద అంశాలు ఉండవచ్చు.అయితే దీని సాంకేతిక అంశాలను విశ్లేషించుకుంటే ఇది విమానరంగ పరిశ్రమకు బాగా ఉపయోగపడిందనే చెప్పాలి. ఈ డ్రీమ్‌లైనర్ ఇటువంటి ప్రమాదానికి గురి కావడం ఇదే తొలిసారి అని ఎయిరిండియా మాజీ కార్యనిర్వాహకులు జితేంద్ర భార్గవ తెలిపారు. ఇప్పటి విమాన ప్రమాదానికి కారణాలు ఏమిటనేవి వెనువెంటనే చెప్పడం సశాస్త్రీయం అన్పించుకోదు. పక్షి ఢీ ఘటన జరిగిందా? లేక ఇంధన జ్వలన కారణమా అనేవి ఏవి కూడా నిర్ధారిత అంశాలు కావని ఆయన వెల్లడించారు. భారీ ప్రమాదంపై పలు ఊహాగానాలు నష్టాన్ని కల్గిస్తాయి. దర్యాప్తు విశ్వసనీయతను దెబ్బతీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎయిర్‌లైన్ పరిశ్రమం వారు కానీ, మీడియా వారు కానీ ప్రమాదం కారణాలపై ఇప్పటికిప్పుడు ఎటువంటి అభిప్రాయాలకు రాకూడదు. పూర్తి స్థాయి దర్యాప్తు ముగిసే వరకూ వేచి ఉండటం మంచిదని సలహా ఇచ్చారు.బుధవారం డ్రీమ్‌లైనర్ విమానం ప్రమాదంతో ఇక ఈ శ్రేణి విమానాలన్నింటిని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తారు. తరువాతనే వీటిని విమానయానానికి పంపిస్తారు. వెంటనే ఈ ఎయిరిండియా బోయింగ్ 787 రకం డ్రీమ్‌లైనర్ విమానాలన్నింటిని సాంకేతికపరంగా పరిశీలించాల్సి ఉంటుందని ఏవియేషన్ నిఘా సంస్థ డిజిసిఏ శుక్రవారం ఆదేశాలు వెలువరించింది.

## ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ పెంపు




రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ఉద్యోగులకు 3.64 శాతం డీఏ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన డీఏ 2023 జనవరి 1 నుంచి వర్తిస్తుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు శుక్రవారం రాత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇటీవల రెండు డీఏలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం ఒక డీఏ ఇచ్చిన ప్రభుత్వం, మరో ఆరు నెలల తర్వాత మరో డీఏ అందించనుంది. కాగా ఉద్యోగులకు ప్రకటించిన ఒక డీఏ చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికిప్రతి నెలా సగటున సుమారు రూ.200 కోట్లు, ఏడాదికి దాదాపు రూ.2,400 కోట్ల అదనపు భారం ఖజానాపై పడనుందని ఆర్థికశాఖ వర్గాలు లెక్కలు వేశాయి. ఓ వైపు పెద్ద ఎత్తున అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు నిధుల కొరత రాకుండా చూస్తూనే మరోవైపు ఉద్యోగుల సంక్షేమానికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా ఇప్పటినుంచి ప్రతినెలా రూ.700 కోట్లను రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ కోసం ఖర్చు చేయాలని నిర్ణయం తీసుకుంది. మొత్తం ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండగా అందులో ఇకటి ఇవ్వడానికి సిద్ధమైంది. మరో నాలుగు డిఏలు పెండింగ్‌లో ఉండనున్నాయి.

## స్థానిక సమరంపై పది రోజుల్లో స్పష్టత

జెడ్పీటీసీ ఎన్నికలకు వెళ్ళే యోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి సీతక్క అన్నారు.రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల బదిలీలు కూడా జరుగుతున్నాయని అన్నారు. వారం రోజుల్లో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు వచ్చే నాటికి మండల నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజల్లోకి తీసు కెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణ రెడ్డి, జిల్లా నాయకులు లావణ్య వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.
కూ లీలకు, భూమిలేని వారికి కూడా ఇందిరమ్మ అభయ హస్తం కింద త్వరలోనే జమ చేస్తామని తెలిపారు. గత సీజన్‌లో రైతుల సంక్షే మం కోసం రూ.36 వేల కోట్ల నిధులను ఖర్చు చేశామన్నారు. రైతు లు రైతు భరోసా కంటే వరి పంట బోనస్‌నే అధికంగా కోరుకుంటున్నారని ఆయన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ ఏడాది ఆరు రకాల సన్న రకాల వంగడాలను ఇతర దేశాల నుంచి కొనుగోలు చేశామని, త్వరలో వాటి వివరాలను వెల్లడిస్తామని అన్నారు. ఈ సీజన్‌లో రైతులకు ఎరువులు కొరత లేకుండా చూస్తామని మం త్రి అన్నారు. ఎరువుల షిప్ రాకపోవడం, రెండు కంపెనీలు మూతపడటం వల్ల ఎరువల విషయంలో కొంత కొరత ఉన్నప్పటికీ జూలై వరకు రాష్ట్రంలో ఎలాంటి సమస్య లేదన్నారు. ఆగస్టులో ఎరువు లు అవసరం ఉంటుందని, ఆ నెలలో ఎదురయ్యే కొరతను అధిగమించేందుకు సిఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి నడ్డాతో మాట్లాడామని, కేంద్రానికి లేఖ కూడా రాశామని తెలిపారు. పామాయిల్ పంటకు మినీమం గ్యారెంట్ ప్రైస్ (ఎంజిపి) పాలసీ అమలు చేసేందుకు కేంద్రంపై వత్తిడి తెచ్చేందుకు తెలంగాణ,

## 25లోగా 'రైతు భరోసా' జమ

ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రాలతో పాటు కేరళ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు చెందిన ప్రజాప్రతినిధుల బృందంతో భారత ప్రధాని మోడీని కలుస్తామని తెలిపారు. పామాయిల్ దిగుమతి సుంకం తగ్గించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ద్వారా భారత ప్రధానికి లేఖ కూడా రాశామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్యలకు ఉపక్రమిస్తుందని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ఆనాటి సాగునీటి ప్రాజెక్టులపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ సబ్ కమిటీలో తాను కూడా ఉన్నానని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తన పేరును ఉటంకించినందున దీనికి సంబంధించిన పూర్తి అధారాలను తాను ఘోష్ కమిషన్‌కు పంపించానని అన్నారు.

## ఇరాన్ గగనతలం మూసివేత..16

## ఎయిరిండియా విమానాల దారి మళ్లింపు

అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు విమాన సర్వీసులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇజ్రాయెల్ దాడి కారణంగా ఇరాన్ తమ గగనతలాన్ని శుక్రవారం మూసివేసింది.ఈ పరిణామాలతో ముంబై నుంచి లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ130ను అత్యవసరంగా దారి మళ్లించాల్సి వచ్చింది. లండన్ హీత్రూముంబై విమానం వియన్నాకు మళ్లించారు. ఎఐ102న్యూయార్క్ ఢిల్లీ విమానాన్ని షార్జాకు, ఏఐ116 న్యూయార్క్ ముంబై విమానం జెడ్డాకు మళ్లించారు. ఎఐ2018 లండన్ హీత్రూ ఢిల్లీ విమానం ముంబైకి,
ఏఐ 129 ముంబైలండన్‌హీత్రూ విమానం,ఏఐ 119ముంబైన్యూయార్క్ తిరిగి ముంబైకి రప్పించారు. ఏఐ 103ఢిల్లీ నుంచి వాషింగ్టన్‌కు వెళ్లవలసిన విమానాన్ని తిరిగి డిల్లీకి రప్పించారు.ఏఐ 106 న్యూయార్క్ ఢిల్లీ విమానాన్ని వియన్నాకు మళ్లించారు. అలాగే మొత్తం 16 విమానాలను ఎయిర్ ఇండియా దారి మళ్లించడమో, వెనక్కి పిలిపించడమో చేసినట్టు సమాచారం. ఇరాన్‌తోపాటు సమీప రీజియన్ల గగనతలం మూసివేయడంతో కొన్ని విమానాల రూట్లు సుదీర్ఘ దూర ప్రయాణం కానున్నాయని, కొన్ని రద్దు కావడం జరుగుతుందని ఇండిగో విమాన సంస్థ ఎక్స్‌లో వెల్లడించింది.

## అణు ఒప్పందం చేసుకోకపోతే పెను విధ్వంసం తప్పదు

చేసింది, చాలా విధ్వంసం జరిగింది. ఇక తొందరపడి వారు అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు ముందుకు రావాలి లేని పక్షంలో ఈసారి దాడులు వారు ఊహించనంత తీవ్రాతితీవ్రంగా ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు.ఇప్పటికీ వారికి అవకాశం ఉందని ఆయన అన్నారు.ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం నాయకుడు ఆయతుల్లా అలీ ఖుమేనీ ఇజ్రాయెల్ కు కఠిన శిక్ష విధిస్తామని తీవ్ర హెచ్చరిక జారీ చేసిన తర్వాత ట్రంప్ ఈ విధమైన హెచ్చరిక చేశారు. ఇజ్రాయెల్ సైనిక విమానాలు, క్షిపణులతో ఇరాన్ అణుశక్తి కేంద్రాలు, యురేనియం శుద్ధి కేంద్రాలపై జరిపిన దాడిలో ఇరాన్ ఆర్మీచీఫ్ మొహమ్మద్ బాఘేరి, రెవల్యూషనరీ గార్డ్ కమాండర్ –ఇన్ చీఫ్ హుస్సేన్ సలామి తో పాటు ఆరుగురుఅణు శాస్త్రవేత్తలు చనిపోయారు.ఇజ్రాయెల్ దాదాపు 200 ఫైటర్ జెట్ లను వినియోగించడంతో పాటు, ఇరాన్ తన అణుశక్తి కార్యకలాపాలకు స్వస్తి చెప్పని పక్షంలో తమ దాడులు మున్ముందు కూడా కొనసాగుతాయని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు హెచ్చరించారు.

## ఇరాన్ గగనతలం మూసివేత..16

## ఎయిరిండియా విమానాల దారి మళ్లింపు

అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు విమాన సర్వీసులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇజ్రాయెల్ దాడి కారణంగా ఇరాన్ తమ గగనతలాన్ని శుక్రవారం మూసివేసింది.ఈ పరిణామాలతో ముంబై నుంచి లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం ఏఐ130ను అత్యవసరంగా దారి మళ్లించాల్సి వచ్చింది. లండన్ హీత్రూముంబై విమానం వియన్నాకు మళ్లించారు. ఎఐ102న్యూయార్క్ ఢిల్లీ విమానాన్ని షార్జాకు, ఏఐ116 న్యూయార్క్ ముంబై విమానం జెడ్డాకు మళ్లించారు. ఎఐ2018 లండన్ హీత్రూ ఢిల్లీ విమానం ముంబైకి,ఏఐ 129 ముంబైలండన్‌హీత్రూ విమానం,ఏఐ 119ముంబైన్యూయార్క్ తిరిగి ముంబైకి రప్పించారు. ఏఐ 103ఢిల్లీ నుంచి వాషింగ్టన్‌కు వెళ్లవలసిన విమానాన్ని తిరిగి డిల్లీకి రప్పించారు.ఏఐ 106 న్యూయార్క్ ఢిల్లీ విమానాన్ని వియన్నాకు మళ్లించారు. అలాగే మొత్తం 16 విమానాలను ఎయిర్ ఇండియా దారి మళ్లించడమో, వెనక్కి పిలిపించడమో చేసినట్టు సమాచారం. ఇరాన్‌తోపాటు సమీప రీజియన్ల గగనతలం మూసివేయడంతో కొన్ని విమానాల రూట్లు సుదీర్ఘ దూర ప్రయాణం కానున్నాయని, కొన్ని రద్దు కావడం జరుగుతుందని ఇండిగో విమాన సంస్థ ఎక్స్‌లో వెల్లడించింది.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శనివారం 14 జూన్ 2025

### విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు

### నోటు పుస్తకాల ఉచిత పంపిణీ...



కొల్లాపూర్, జూన్ 13 ( నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్) కొల్లాపూర్ మండలం ఎల్లూరు గ్రామం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం రోజు పాఠ్య పుస్తకాలను, నోటు పుస్తకాలను ఉపాధ్యాయులు ఉచితము గా పంపిణీ చేశారు.

ఈ సందర్భం గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధ గా ఏకాగ్రత తో చదువు కొని ఉన్నత శ్రేణిలలో ఉత్తీర్ణులు అవుతూ చదువుకున్న పాఠశాలకు, బోధించిన ఉపాధ్యాయులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని విద్యార్థిని విద్యార్థులకు ఉద్బోధించారు.

ఈ పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు రఘువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు మునిశ్వర్, డి. శ్రీకాంత్, రంగినేని శ్రీధర్, సీనయ్య, చక్రధర్ రెడ్డి , రాము, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## "వరి పంట ను ఎందుకు వేస్తున్నారు"అని..

## నేను రైతులను,

## ప్రశ్నించలేదు..ఆక్షేపించలేదు....



కొల్లాపూర్, జూన్ 13 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి.మల్లిఖార్జున సాగర్)నాగర్ కర్నూల్ జిల్లా లోని రైతులను తాను "వరి పంటను ఎందుకు వేస్తున్నారని" ప్రశ్నించినట్లు" వరి పంట ను వేయొద్దంటూ," ఆక్షేపించినట్లు ఒక ప్రముఖ దిన పత్రిక లో వచ్చిన వార్తలు అవాస్తవమని అట్టి వార్తలను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బధావత్ సంతోష్ శుక్రవారం రోజు ఖండించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణ లో శుక్రవారం రోజు కలెక్టర్ బధావత్ సంతోష్ మాట్లాడుతూ వరి కొనుగోళ్ల సమస్యల పై సోమవారం "ప్రజావాణి"లో తనను కలిసేందుకు వచ్చిన రైతులను వరి పంటను ఎందుకు వేస్తున్నారని తాను ప్రశ్నించినట్లు శుక్రవారం ఒక ప్రముఖ దిన పత్రిక లో వచ్చిన వార్త పూర్తి గా అవాస్తవమని కలెక్టర్ ఖండించారు.సోమవారం నిర్వహించిన "ప్రజావాణి" కార్యక్రమం లో తన ను రైతులు ఎవరు కలవ లేదని, ఆ వార్త పూర్తి గా అవాస్తవమని, కల్పితము అని, అనని దానిని అన్నట్లు ఆ పత్రిక లో ప్రచురించిన నిరాధార వార్త ను జిల్లా కలెక్టర్ ఖండిస్తూ ప్రకటనను విడుదల చేశారు. వరి పంటను ఎందుకు వేస్తున్నారు...? అని తనను వరి కొనుగోళ్ల సమస్యల పై సోమవారం ప్రజావాణి లో తనను కలిసేందుకు వచ్చిన రైతులను ప్రశ్నించినట్లు శుక్రవారం ఒక ప్రముఖ దిన పత్రిక లో వచ్చిన వార్త పూర్తి అవాస్తమని, అట్టి వార్త ను రాసే ముందు ఆ వార్తను రాసిన జర్నలిస్టు తన వివరణ తీసుకొని వాస్తవాన్ని ప్రచురించి ఉంటే బాగుండేదని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అంటు, ఇలాంటి వార్తలను ప్రచురించే కన్నా ముందు తమ వివరణ ను జర్నలిస్టులు తెలుసుకొని ప్రచురించాలని కలెక్టర్ సూచించారు.

### కార్మిక శాఖ కార్యాలయంలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

### కార్మిక సమస్యలను పరిష్కరించాలి

### అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం (ఏ.ఐ.సి.టి.యు) తెలంగాణ రాష్ట్ర

### అధ్యక్షులు తుడం అనిల్ కుమార్



నేటి సత్యం. హైదరాబాద్. జూన్ 13 తెలంగాణ రాష్ట్రంలోని కార్మిక శాఖ కార్యాలయాలలో గల ఖాళీ పోస్టులను భర్తీ చేసి కార్మిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర సంయుక్త లేబర్ కమిషనర్ చంద్రశేఖర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏ.ఐ.సి.టి.యు రాష్ట్ర అధ్యక్షులు తుడం అనిల్ కుమార్ మాట్లాడుతూ.... కార్మిక శాఖ కార్యాలయాలలో వివిధ స్థాయిల పోస్టులు ఖాళీగా ఉండటం వలన కార్మికుల సమస్యల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించపడుట లేదు.కార్మికులు క్లైములు నెలలు గడుస్తున్న పరిష్కరించడం లేదు.రాష్ట్రంలోని ఆయా ప్రాంతాలలో ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసి కార్మికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నర్రప్రతాప్, రాష్ట్ర రాష్ట్ర సహాయ కార్యదర్శి కంచ వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు మేక మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు..

# భవన నిర్మాణ సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ రంగానికి

# అప్పజెప్పే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలి

### ఏఐటీయూసీ డిమాండ్




నాగర్ కర్నూల్. నేటి సత్యం. జూన్ 13 భవన నిర్మాణ సంక్షేమ బోర్డు లో ప్రమాదవశాత్తు సహజ మరణం జరిగినటువంటి క్లేవులను భీమారంగానికి అప్పజెప్పాలి అనుకున్న ప్రభుత్వ నిర్ణయాన్ని తక్షణ ఉపశమహించుకోవాలని ఏఐటీయూసీ తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మారేడు శివ శంకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు,

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా స్థాయి సమావేశం దాంగంట్ల వెంకటస్వామి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన జరిగింది, మారేడు శివ శంకర్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డును ఇన్సూరెన్స్ రంగాలకు ఇవ్వాలని ప్రభుత్వము ఆలోచన చేయడం బాధాకరమని అన్నారు.

2009 నుంచి మన రాష్ట్రంలో లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా కార్మికులకు పథకాలు అందుతున్నాయి ఇప్పుడు ఎలాంటి కారణాలు లేకుండా భీమా రంగానికి అప్పజెప్పడం ఎంతవరకు సమంజసం ఆలోచించాలి రాష్ట్రంలో 15 లక్షాకుపైగా మంది భవన నిర్మాణ కార్మికులు నమోదయి ఉన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా చెల్లిస్తున్నటువంటి డబ్బులు లేబర్ డిపార్ట్మెంట్ చేతులు దులుపుకొని బీమా కంపెనీకి అప్పజెప్పడంలో మతల ఏంటో చెప్పాలని అన్నారు అధికారులు ఎలాంటి కారణాలు చెప్పకుండా గోప్యంగా ఉంచడంలో అంతరం అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. భీమా కంపెనీలకు అప్పజెప్పడం అంటే సంక్షేమ బోర్డు ఎత్తి వేసే కుట్రలో భాగమే అని ఆరోపించారు. ఈ నెల నాలుగో తేదీన గుట్టు చప్పుడు కాకుండా సంక్షేమ బోర్డు వారు ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి టెండర్ కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేశారు .ఇన్సురేన్స్ కంపెనీకి అప్పజెప్పడం వల్ల కార్మికులకు వచ్చే అదనపు ప్రయోజనాలు ఏంటో చెప్పట్లేదు. సంక్షేమ బోర్డులో కోట్ల రూపాయలు ఉన్నప్పటికీ లేబర్ అధికారులు కార్మికులకు నిధులు మంజూరు చేయకుండా జాప్యం చేస్తూ ఈరోజు అప్పనంగా బీమా కంపెనీ లకు అప్పుచెప్పటం విచారకరమని అన్నారు. కార్మికులను కార్మిక శాఖకు దూరం చేసే కుట్రలో భాగంగా ఇలాంటి ప్రయత్నం లేబర్ అధికారులు ప్రభుత్వం కూడాబల్కు కొని చేస్తున్నారని అన్నారు. లేబర్ అధికారులు తమ పని భారం తగ్గించుకోవడం కోసం బీమా కంపెనీలకు సంక్షేమ బోర్డు నిధులు మళ్ళిస్తున్నారని అన్నారు. ఒక్కొక్క కార్మికునికి ఎంత ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లిస్తున్నారు అధికారులు అడిగితే సమాధానం చెప్పడం లేదని ఈ పథకాన్ని ఏ విధంగా అమలు చేస్తారు దీని మీద ఎవరిది అజమాయిషీ ఉంటది కూడా అధికారుల సమాధానం దాటవేస్తున్నారని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును కార్మిక సంఘాల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. కార్మిక సంఘాలతో చర్చలు జరిపిన అనంతరం వీటి పై ముందుకు వెళ్లాలని కోరారు. రెన్యువల్ గ్యాప్ పేరుతో క్లెయిమ్ నిలిపివేయడం విచారకరమని అన్నారు. వెంటనే బీమా కంపెనీలకు ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు అప్పచెపితే ఏ విధంగా డబ్బులు ఇవ్వకుండా తప్పులు వెతుక్కోవాలి అని ఇన్సూరెన్స్ కంపెనీలు చూస్తాయని అన్నారు. కార్మికుల స్థితిగతుల గురించి కార్మిక శాఖ అధికారులకు సరైన అవగాహన ఉంటుందని నిజమైన కార్మికులను గుర్తించడంలో లేబర్ శాఖ మరింత లోతుగా పనిచేయాలని తద్వారా కార్మికులకు న్యాయం జరుగుతుందని అన్నారు. భవనిర్మాణ సంక్షేమ బోర్డు క్లైములు భీమా కంపెనీలకు అప్పజెప్పే టెండర్లు వెంటనే రద్దు చేయకపోతే ఏఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాంగాట్ల వెంకట్ స్వామి జిల్లా నాయకులు గొర్ల సత్యం కార్మికులు మల్లేష్, వంశీ, డి శ్రీను, సింగోటి తదితరులు పాల్గొన్నారు

# కొల్లాపూర్ లో ఎగుడు దిగుడు

### కొల్లాపూర్ లో ఎగుడు దిగుడు

### రోడ్ల సొగసు చూడతరమా..!

కొల్లాపూర్ జూన్ 13 (నేటి సత్యం ప్రతినిధి.)కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం (మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రాతినిథ్యం ) లోని సిసి రోడ్ల సొగసు చూడతరము కావడం లేదని, సీసీ రోడ్లను ఎగుడు దిగుడు గా ఒక క్రమ పద్ధతి లేకుండా నిర్మించడం వలన తాము అనేక ఇబ్బందులను ఇక్కట్ల ను ప్రమాదాలను ఎదుర్కొంటున్నామని కొల్లాపూర్ పట్టణ పురవీధుల గుండా ప్రయాణం చేసే వాహనదారులు వాపోతన్నారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని ఆర్టీసీ బస్టాండ్ నుండి స్కాలర్ పాఠశాలకు వెళ్లే రహదారిలో సిసి రోడ్లను ఎగుడు దిగుడు గా నిర్మిస్తూ నిర్మాణదారులు చేసిన నిర్లక్ష్యాలకు ఆ మార్గం గుండా వెళ్లే వాహనదారులకు అక్కడ రోడ్డు ఎగుడు దిగుడు గా ఉన్న విషయము తెలియక ప్రమాదాలు కొని తెచ్చు కుంటున్నారు.

దీనికి తోడు కొల్లాపూర్ పట్టణం లోని వివిధ వార్డుల లోని సిసి రోడ్లను మిషన్ భగీరథ తాగునీటి పథకము కనెక్షన్ల కొరకు ఇష్టము వచ్చినట్లు తవ్విన కాంట్రాక్టు దారులు తిరిగి అట్టి రోడ్డును క్రమ పద్ధతి లో నిర్మించకుండా చేసిన నిర్లక్ష్యాల మూలము గా



కూడా కొల్లాపూర్ పట్టణ రోడ్లన్నీ ఎగుడు దిగుడు గా గుంతల మయమై ఉన్నాయి.

ప్రస్తుత వర్షాకాలం అందులో ఎగుడు దిగుడు గా ఉన్న రోడ్ల పైనీ గుంతల లో వర్షపు నీరు నిలిచి ఎక్కడ గుంత ఉందో..? ఎక్కడ ఎత్తుగా ఉందో..? తెలియక ఆ మార్గము గుండా వెళు తున్న కొల్లాపూర్ పట్టణవాసులు ముఖ్యము గా కొల్లాపూర్ పట్టణ వీధులలో తిరిగే ఇతర ప్రాంతాలకు చెందిన వాహనదారులు అనేక ఇక్కట్లను ఎదుర్కొంటూ ప్రమాదాల బారిన పడుతున్నారు.

మిషన్ భగీరథ మంచినీటి పథకం సరఫరా కాంట్రాక్టులు రోడ్లను తవ్వి నిర్లక్ష్యం గా వదిలేసినా సంబంధిత అధికారులు కానీ కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కొంత అలాగే సిసి రోడ్ల నిర్మాణము ను ఎగుడు దిగుడుగా నిర్మాణాలు చేసిన అధికారులు పట్టించుకోకపోవడం కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో అధికారుల నిధుల నిర్వహణ నిర్లక్ష్యాలు తేటతెల్లము చేస్తున్నాయి.

అధికారులు ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకొని కొల్లాపూర్ పట్టణం లో ఎగుడు దిగుడు గా నిర్మించిన సిసి రోడ్ల ను ఒక గ్రామ పద్ధతి లో నిర్మించాలని అలాగే మిషన్ భగీరథ తాగునీటి పథకం కొరకు రోడ్ల ను తవ్విన చోట రోడ్ల ను తిరిగి నిర్మించాలని రోడ్ల పై గుంతలు లేకుండా చేయాలని కొల్లాపూర్ పట్టణ పుర వీధుల గుండా వాహనాలు నడిపే వాహన చోదకులు కొల్లాపూర్ మున్సిపాలిటీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కార్పొరేట్లకు ఖనిజ సంపదను దోచి పెట్టేందుకే ఆపరేషన్ కగార్: బాల నరసింహ

నేటి సత్యం. నాగర్ కర్నూల్. జూన్13దేశం అడవుల్లో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు దోచి పెట్టేందుకు అడవుల నుంచి నక్సలైట్లు ఆదివాసీలను తరిమేసేందుకు బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ చేపడుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ విమర్శించారు. గురువారం వనపర్తి సిపిఐ జిల్లాలో జిల్లా కార్యదర్శి కే విజయరాములు అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల కోసం పనిచేస్తుందా, ప్రజల కోసమా అన్నది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొనని బిజెపి దేశభక్తి గురించి మాట్లాడుతోందని, పోరాటంలో పాల్గొన్న వారు ఉంటే రుజువు చేయాలన్నారు. భారతదేశం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రిమోట్ కంట్రోల్ లో పనిచేస్తుందనిగతంలో ఎన్నడు ఈ పరిస్థితి లేదన్నారు. సనాతన ధర్మాన్ని కాపాడాలని బిజెపి చెబుతోందని సతీసహగమనం వంటి దురాచారాలు దేశంలో కొనసాగాలా బిజెపి నాయకులు సమాధానం చెప్పాలన్నారు. వానాకాలం మొదలైందని రాష్ట్రంలో రైతులకు విత్తనాలు ఎరువులు కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తగినన్ని ఎరువులను రాష్ట్రానికి కేంద్రం ఇవ్వలేదని చెబుతున్నారని గుర్తు చేశారు. 35 శాతం మంది రైతులకు ఇంకా రుణమాఫీ కాలేదని




వెంటనే మాఫీ చేయాలన్నారు. రైతు భరోసా నాలుగు ఎకరాలు ఉన్న రైతుల వరకే వేశారని తక్కిన రైతులకు రైతు భరోసా సొమ్ము ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ వికాస్ పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ప్రజలు రైతుల సమస్యలపై పోరాటానికి సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు, వనపర్తి పట్టణ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రయ్య, అబ్రహం, సీఎన్ శెట్టి, రవీందర్, భాస్కర్, గోపాలకృష్ణ, కుతుబ్, శ్రీహరి, డంగు కురుమయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# శేషాచలం అడవుల్లో కొత్త జీవి.. అరుదైన 'నలికిరి' గుర్తింపు

### 'డెక్కన్ గ్రాసైల్ స్కింక్'గా

### నామకరణం చేసిన జెడ్ఎస్ఐ

### పాక్షిక పారదర్శక

### కనురెప్పలతో పామును

### పోలిన రూపం

ఏపీలోని శేషాచలం, తెలంగాణలోని అమ్రాబాద్‌లోనే దీని ఉనికి

జెడ్ఎస్ఐ, లండన్ మ్యూజియం శాస్త్రవేత్తల ఉమ్మడి పరిశోధన

తూర్పు కనుమల్లో విస్తరించిన శేషాచలం రిజర్వ్ ఫారెస్ట్ జీవవైవిధ్యానికి పెట్టింది పేరు. ఇక్కడి అటవీ ప్రాంతంలో జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జెడ్ఎస్ఐ) శాస్త్రవేత్తలు ఒక అరుదైన, కొత్త జాతికి చెందిన స్కింక్ (నలికిరి)ను కనుగొన్నారు. ఈ కీలక విషయాన్ని జెడ్ఎస్ఐ డైరెక్టర్ డాక్టర్ ధ్రితి బెనర్జీ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈ నూతన ఆవిష్కరణ జీవ వైవిధ్య పరిరక్షణ ప్రాముఖ్యతను మరోసారి చాటిచెప్పింది.

కొత్తగా గుర్తించిన ఈ స్కింక్ జాతికి 'డెక్కన్ గ్రాసైల్ స్కింక్' అని శాస్త్రీయ నామకరణం చేసినట్టు డాక్టర్ బెనర్జీ తెలిపారు. ఈ జీవి చూడటానికి పామును పోలి ఉంటుందని, దీనికి పాక్షిక పారదర్శకమైన కనురెప్పలు, శరీరంపై విభిన్నమైన చారలు ఉన్నాయని ఆమె వివరించారు. ప్రస్తుతం ఈ అరుదైన జీవి ఆంధ్రప్రదేశ్‌లోని శేషాచలం అటవీ ప్రాంతంతో పాటు, తెలంగాణలోని అమ్రాబాద్ పులుల అభయారణ్యంలో మాత్రమే కనిపిస్తున్నట్టు పరిశోధకులు గుర్తించారు. ఈ రెండు ప్రాంతాల్లో ఇటువంటి ప్రత్యేక జీవి మనుగడ సాగిస్తుండటం అక్కడి జీవావరణ వ్యవస్థ ప్రాముఖ్యతను తెలియజేస్తోందని డాక్టర్ బెనర్జీ పేర్కొన్నారు.

ఈ ముఖ్యమైన పరిశోధనలో జెడ్ఎస్ఐకి చెందిన హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం, కోల్‌కతాలోని రెప్టిలియా విభాగం శాస్త్రవేత్తలతో పాటు లండన్‌లోని నేచురల్ హిస్టరీ మ్యూజియంకు చెందిన పరిశోధకులు కూడా పాలుపంచుకున్నారని జెడ్ఎస్ఐ ప్రతినిధి డాక్టర్ దీపా జైస్వాల్ తన ప్రకటనలో తెలిపారు. ఇలాంటి ఆవిష్కరణలు తూర్పు కనుమల ప్రాంతంలోని జీవ వైవిధ్య సంపదను మరింత లోతుగా అర్థం చేసుకోవడానికి, దాని పరిరక్షణకు దోహదపడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శనివారం 14 జూన్ 2025

# ప్రజలు దేవుళ్ళు కాలనీలు దేవాలయాలు....

# చందానగర్ రైల్వే బ్రిడ్జిలో వర్షపు నీటిని తొలగించని పాలకులు.







### చందానగర్ రైల్వే బ్రిడ్జిలో వర్షపు నీటిని తొలగించని పాలకులు.

### తెలంగాణ ఎవరి పాలయింది.. ఎవరు దోచుకుంటున్నారు..?

**నేటి సత్యం.హైదరాబాద్ జూన్13 ,** ప్రజా సమస్యలను పట్టించుకునే నాథుడు లేక అగమ్య గోచరంగా మారిన శేర్లింగంపల్లి నియోజక వర్గం అన్నమో రామచంద్ర అంటూ అల్లాడే రోజులు ఆసన్నమయ్యాయని బి ఆర్ ఎస్ రాష్ట్ర సీనియర్ నేత మారబోయిన రవి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లింగంపల్లి,చందానగర్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలలో నిలిచిన నీరును తొలగించని వైనం, రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి నియోజక వర్గంలో దాపురించింది, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు రవి యాదవ్ ప్రజలు దేవుళ్ళు కాలనీలో దేవాలయాలుగా మార్చేందుకు ముందుకు వచ్చి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఆయన సొంత డబ్బులతో రైల్వే బ్రిడ్జిలలో మర్చిపోయిన వర్షపు నీటిని లక్షల రూపాయలు వెచ్చించి బయటకి తొలగిస్తున్నారు, అయినా నిర్మాణాలు గతంలో 2009 సంవత్సరంలో కాంట్రాక్టర్లతో కుమ్మక్కై నాసిరకం పనులు చేపట్టడంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, ఇలాంటి సమస్యలను గమనించిన మారబోయిన రవి యాదవ్ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఇంతకంటే సులభమైన మార్గం ఏమీ లేదని భావించి ప్రజలే దేవుళ్ళు పల్లెలు దేవాలయాలు గా మార్చేందుకు కంకణం కట్టుకున్నారు, గత 15 రోజుల క్రితం అండర్పాస్ రైల్వే బ్రిడ్జిలో వర్షపు నీరు డ్రైనేజీ నీరు నిండిపోయిన వాన యజమానులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా నీరును తొలగించారు, అనుకోకుండా ప్రకృతి వైపర్యాల దృశ్య వరుణుడు కరుణించక అనేక ఇబ్బందులు శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్నారు, ఇన్ని సమస్యలు తలెత్తిన స్థానిక కార్పొరేటర్ ఎమ్మెల్యే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తుందన్నారు, సమస్యల వలయంలో పాపి రెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప, హైటెక్ సిటీ మాదాపూర్ గచ్చిబౌలి పరిసర ప్రాంతాలలో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న పాలకులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు, ఎన్నికల సమయంలో మాకే ఓటేయండి అని చెప్పడమే కాక ప్రభుత్వ భూములనే కాక ఆక్రమించుకోవడం వీరికి అలవాటు పడిందని స్పష్టంగా చెప్పవచ్చున్నారు, దుష్ట శక్తులను అంతమొందించడానికి ఆయన కంకణం కట్టుకొని ప్రజా సమస్యల కోసం ముందడుగు వేశారు, అనేక పనులను ఆయన సొంత డబ్బులతో చేపించడంతో ప్రజలు హారతులు పడుతున్నారు,

ఆయనకు ప్రజలు చెప్పే మాటలు ఇలా ఉన్నాయి, సారు మాకు ఎమ్మెల్యే,కార్పొరేటర్ ఎక్కడ ఉంటారో తెలియదని సమాధానం చెబుతున్నారు, సమస్యలతో సతమతం అమవుతున్న కాలనీలను కాపాడటమే నా లక్ష్యమని రవి యాదవ్ ముందుకు రావడంతో కాంగ్రెస్ కార్పొరేటర్ ఎమ్మెల్యే గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నట్లు గుబులు పుట్టిస్తున్నారు, ఏది ఏమైనా ఆయన ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ముందడుగు వేశారు, రాజీవ్ గృహకల్ప లో ప్రతిరోజు నీరు అందేందుకు కృషి చేస్తామన్నారు, వాటర్ ట్యాంకులను పరిశుభ్రం చేయలేక నాచు వస్తుందని ప్రజలు ఆయన దృష్టికి తీసుకురావడంతో అయ్యో మీ పరిస్థితి ఇంతగా మిగిలిపోయిందా అని కంటనీరు కార్చారు, రాబోయే ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిచి తప్పకుండా మీ సమస్యలను పరిష్కరించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కూడా ఇప్పిస్తానని, వాటితో పాటు స్థానిక సమస్యలను రోడ్లు డ్రైనేజీలు క్లీన్ చేపిస్తామని హామీ ఇచ్చారు, గోపి చెరువును మినీ ట్యాంక్ పండుగ మారుస్తామన్న కార్పొరేటర్ హామీలు నీతి మూటల పాలయ్యాయని అలాంటి వాటిని ప్రభుత్వంతో పరిష్కరించి నెరవేరుస్తామని చెప్పడంతో రాబోయే ఎన్నికల్లో మీరే గెలుపు పొందాలని ప్రజలు ఆయనకు మంగళ హారతులు పడుతున్నారు, దీవెనలతో ముందుకు సాగుతున్న రవి యాదవ్ ప్రజలను దేవుళ్ళుగా మార్చి అర్ధరాత్రి ఆయనకు ఫోన్ చేస్తే వచ్చి జెసిబి లతో సమస్యలను పరిష్కారం చేస్తుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# మహిళలకు రక్షణ కరువైంది. పై మీద

**నేటి సత్యం. శంకరపల్లి. జూన్ 13**భారత జాతీయ మహిళా సమాఖ్య శంకర్పల్లి మండల రెండవ మాసవ సభ శంకరపల్లి మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగింది ఈ కార్యక్రమానికి మండల మహిళా సంఘం అధ్యక్షురాలు రాములమ్మ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి ప్రమీదా బేగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చేవెళ్ల నియోజకవర్గం కన్వీనర్ కే రామస్వామి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం బి కే యం జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య సిపిఐ మండల కార్యదర్శి పి సుధీర్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మహిళా సంఘం ప్రధాన కార్యదర్శిపై మీద బేగం మాట్లాడుతూమహిళల పైన జరుగుతున్న అత్యాచారాలు దౌర్జన్యాలు అరాచకాలపై వారు తీవ్రంగా విమర్శించారు సమాజంలో మార్పు రావడం కోసం మహిళల పాత్ర ఎంతో ఉందని వారు పేర్కొన్నారు మహిళలకు చదువులో రాజకీయాల్లో రిజర్వేషన్స్ ఇవ్వాలని వారి వాటా వారికి కల్పించాలని వారు కోరారు మహిళా సంఘాన్ని స్వతంత్రానికి ముందు మహిళల పాత్ర ఎంతో గణనీయమైందని ఆనాటి త్యాగదనులు మల్లు స్వరాజ్యం ఆరుట్ల కమలాదేవి ఎందరో మహిళా మణులు పోరాటాలలో రవీరవనితలని వారు పేర్కొన్నారు మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల మాట్లాడుతూ గ్రామ గ్రామాలలో మహిళా సంఘాలను బలోపేతం చేయాలని మహిళా హక్కుల పైన పోరాడాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి సిపిఐ జిల్లా కార్యవర్గ




సభ్యుడు ఎం ప్రభు లింగం జె అంజయ్య మాట్లాడుతూ సమాజంలో మార్పులు కోసం పోరాడాలని వారు కోరారు మహాసభ అనంతరం తొమ్మిది మందితో నూతన మహిళా సంఘం కమిటీని ఎన్నుకున్నారు గౌరవాధ్యక్షులుగా రాములమ్మ అధ్యక్షులుగా వడ్డే సంతోష కార్యదర్శిగా రాణి ఉపాధ్యక్షులుగా చంద్రకళ సువర్ణ లావణ్య వి యాదమ్మ జయ వెంకటలక్ష్మి సంతోష్ కుమార్ యాదమ్మ యశోద తో నూతన కమిటీ ఏర్పాటు చేసిన

# రికార్డు స్థాయి లో నాగర్ కర్నూల్ జిల్లాలో" వరి" ధాన్యం కొనుగోలు

**కొల్లాపూర్, జూన్ 13 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి.మల్లిఖర్జున సాగర్)**నాగర్ కర్నూల్ జిల్లా లో మునుపెన్నడూ లేని విధం గా చారిత్రాత్మకం గా 28,705 మంది రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోళ్ళు చేసినట్లు,రైతుల ఖాతా ల్లో నిర్ణిత సమయం లో నేరు గా రూ.335 కోట్లు జమ చేసినట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బధావత్ సంతోష్ తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న 232 వరి కొనుగోలు కేంద్రాలను అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించి కొనుగోలు కేంద్రాలకు రైతులకు తీసుకువచ్చిన వరి ధాన్యం తేమ ను పరికరాలలో పరిశీలించారు. వరి కొనుగోలు రికార్డులను సంబంధిత సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. 142 మిల్లులకు వరి ధాన్యమును తరలింపు చేస్తున్న వాహనాల డ్రైవర్ల తో కలెక్టర్ ముచ్చటిస్తూ తరలింపులో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..? అని వాహనాల డ్రైవర్లని అడిగి తెలుసుకున్నారు. వాహనాలలో తరలిస్తున్న వరి ధాన్యము బస్తాలను కలెక్టర్ పరిశీలించారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం కలెక్టర్ బధావత్ సంతోష్ మాట్లాడుతూ అన్నదాత కు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉంటూ యాసంగి లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నదని కలెక్టర్ తెలియజేశారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తం గా రైతుల అభ్యున్నతి, సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలు రైతన్నల దరి కి చేర వేయడం తో పాటు రైతుల కోసం నిరంతరం జిల్లా అధికార యంత్రాంగం బాధ్యతాయుతం గా విధులు నిర్వహిస్తోందని, ఈ విషయం లో అన్నదాతలకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయి లో తన తో పాటు అధికారులు పని చేశారని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 1 లక్షా 60 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరిగిందని, వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి అయ్యిందని, రైతుల అవసరాలకు, విత్తనాల వినియోగానికి అవసరమైన మేరకు వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధం గా ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో అనుకూలమైన వాతావరణం, సారవంతమైన నేలలు మరియు నీటి వనరులు సమృద్ధి గా ఉండడం తో వరి పంటల సాగు ఈ సంవత్సరం గణనీయం గా పెరిగిందని కలెక్టర్ సంతోష్ అన్నారు. జిల్లా చరిత్ర లో గతం లో ఎన్నడూ లేని విధం గా ప్రప్రథమం గా పెద్ద మొత్తం లో వరి ధాన్యం నేరు గా రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని, అదే సమయం లో ధాన్యం డబ్బులను కూడా వారి ఖాతాల్లో జమ చేశామనీ కలెక్టర్ బదావత్ సంతోష్ తెలియజేశారు.




అలాగే మున్ముందు రోజుల్లో కూడా అధికారులు, రైతుల సహకారం, సమన్వయం తో జిల్లా లో రైతులకు అన్ని రకాలుగా సేవలందించడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. జిల్లా లో ఇంకా 10,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉందని, రానున్న రెండు మూడు రోజుల్లోనే కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తామని కలెక్టర్ అన్నారు. యాసంగి లో వర్షాలు కురిసినప్పటికీ అందుకు ప్రత్యామ్నాయం గా ధాన్యం తడవకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు కల్పించడం తో పాటు చివరి గింజ వరకు వడ్ల ను కొనుగోలు చేసి రైతులకు గతం లో కంటే ముందు గానే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని కలెక్టర్ తెలియజేశారు. జిల్లా లో వరి ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభమైనప్పటి నుంచి జిల్లా వ్యాప్తం గా ఉన్న కొనుగోలు కేంద్రాలను తాను సైతం ఆకస్మికం గా తనిఖీలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టామని ఈ విషయం లో రైతులు కూడా తమ తోడ్పాటునందించారని కలెక్టర్ సంతోష్ తెలియజేశారు.

అన్నదాత ల కోసం జిల్లా యంత్రాంగం నిరంతరం తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తున్నారన్నారు.

ఈ విషయం లో జిల్లా వ్యాప్తం గా ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం తో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు క్షేత్రస్థాయిలో స్వయం గా తాను పర్యటించి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరుగుతోందని కలెక్టర్ బదావత్ సంతోష్ తెలియజేశారు. జిల్లా లో తాను పర్యటిస్తున్న సమయం లో రైతులు సైతం తమకు కొన్ని సలహాలు చేయగా వాటిని వెంటనే అమలు చేయడం తో పాటు రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేసినట్లు కలెక్టర్ తెలియజేశారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తం గా నేటి వరకు 28,705 మంది రైతుల నుండి 1 లక్ష 71 వేల 694 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, అందు లో 26 వేల 314 మంది రైతులకు రూ. 335 కోట్లు ధాన్యం డబ్బులను నేరు గా నిర్దేశిత సమయం లో రైతుల ఖాతా లో జమ చేసినట్లు, అందులో మరో 239 మంది రైతులకు చెల్లించాల్సిన రూ. 60 కోట్లు కూడా త్వరితగతిన రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ బదావత్ సంతోష్ తెలియజేశారు. జిల్లా చరిత్ర లో గతం లో ఎన్నడూ లేని విధం గా ప్రప్రథమం గా పెద్ద మొత్తం లో వరి ధాన్యం నేరు గా రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని, అదే సమయం లో ధాన్యం డబ్బులను కూడా వారి ఖాతాల్లో జమ చేశామని కలెక్టర్ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చివరి గింజ వరకు ధాన్యం కొనుగోళ్ళు చేయడం జరుగుతుందని ఈ విషయం లో రైతులు ఏమాత్రం అధైర్య పడరాదని కలెక్టర్ బదావత్ సంతోష్ నాగర్ కర్నూల్ జిల్లాలోని రైతన్నలకు తెలియజేశారు.

## యోగ శిక్షకుల నియామకానికై.. దరఖాస్తులు చేసుకోండి...



**కొల్లాపూర్, జూన్ 13 (నేటి సత్యం ప్రతినిధి: యస్.పి. మల్లికార్జున సాగర్)**తెలంగాణ యోగ అధ్యయన పరిషత్ బేగంపేట్ హైదరాబాద్ వారు ఆయుష్ శాఖ యందు 264 యోగా శిక్షకుల నియామకానికై స్త్రీల కు, పురుషులకు ఇంటర్వ్యూలు నిర్వహించుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నదని అర్హత గల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా పతంజలి యోగ సమితి అధ్యక్షులు అల్వాల అర్జున్ గౌడ్ తెలియజేశారు.

ఈ నెల 16, 17 తేదీల యందు అవసరమైన సర్టిఫికెట్లతో యోగ అధ్యయన పరిషత్ బేగంపేట్ కార్యాలయం నందు ఇంటర్వ్యూకి హాజరు కాగలరని మల్టీజ్జోన్ 1 లో 100 పోస్టులు ఉన్నాయని అందులో పురుషులకు 53, మహిళలకు 47,, అలాగే మల్టీజోన్ 2 లో 164 పోస్టులు ఉన్నాయని అందులో పురుషులకు 71 మహిళలకు 93 పోస్టులు మొత్తము 264 ఖాళీలు భర్తీ చేయుటకు నోటిఫికేషన్ విడుదల అయినదని నాగర్ కర్నూల్ జిల్లా పతాంజలి యోగ సమితి అధ్యక్షుడు అల్వాల్ అర్జున్ గౌడ్ తెలియజేశారు. అసిస్టెంట్ యోగ టీచర్ ట్రైనింగ్ చేసిన వారు, ఆన్లైన్లో పతంజలి యోగా నందు శిక్షణ పొందిన వారు ఈ పోస్టులకు అర్హులు అని ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు తగిన ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 17వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని, అట్టి దరఖాస్తులను తెలంగాణ యోగాధ్యయన పరిషత్ బేగంపేట్, హైదరాబాదు వారికి గడువు లోగా పంపించుకోవాలని అర్జున్ గౌడ్ తెలియజేశారు.

## యూజీడీ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్




**నేటి సత్యం. ఆల్విన్ కాలనీ. జూన్ 13**124 ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ పరిధిలోని నాగమ్మ నగర్ లో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, కాసాని శంకర్, దాతి రమేష్, వెంకట్రావు, కటికరవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారువెల్ల గ్రామంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం..



**గన్నేరువరం, నేటి సత్యం న్యూస్: జూన్ 13 (ముడికే రమేష్ యాదవ్ )**
గన్నవరం మండలం పారువెల్ల గ్రామ పాఠశాలలో ఉదయం 10 గంటలకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ కే రామయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను పెంచాలని, అలాగే క్రమశిక్ష ను పెంపొందించాలని, చదువుతోపాటు సంస్కారం నేర్చుకోవాలని విద్యార్థులకు, తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి విజయపాల్ రెడ్డి, ఏ ఏ పీ సి చైర్మన్ వి కవిత, ఉపాధ్యాయులు ఈ భాగ్యలక్ష్మి, ఎండి ఇష్తకర్ అలీ జి కిషన్ రెడ్డి, జి శ్రీనివాస్ కుమార్ గౌడ్, ఎం ఆర్ సి స్ట్రాంగ్ టీచర్స్ శ్రీధర్, జి మహేష్ మరియు అంగన్వాడి టీచర్ ప్రేమలత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నారాయణకు కలిసిన మందకృష్ణ మాదిగ



**నేటి సత్యం హైదరాబాద్. జూన్ 13**సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ శుక్రవారం ఉదయం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసాడు. ఈ సందర్భంగా నారాయణ మందకృష్ణ మాదిగను పద్మశ్రీ అవార్డ్ ను వరించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. పద్మ శ్రీ అవార్డు పట్ల గతంలో భిన్నమైన అభిప్రాయం వుండేదని, కానీ పద్మశ్రీ అవార్ట్ ను మందకృష్ణకు ఇవ్వడం వల్ల ఆ అవార్డుకే గౌరవం వచ్చిందన్నారు. ఇదే విషయాన్ని గతంలో మీడియా ముందు కూడా మాట్లాడినట్లు గుర్తు చేశాడు. నమ్మిన ఆశయం కోసం, ఎత్తుకున్న ఎజెండా కోసం మూడు దశాబ్దాలపాటు అలుపెరగని పోరాట ఫలితమే ఈ పద్మశ్రీ అవార్డ్ అని కొనియాడారు.సుమారు గంటసేపు ఎస్సీ వర్గీకరణ, చట్టసభల్లో బీసీల రిజర్వేషన్లు, కులగణన మొదలైన అంశాల గురించి ఇరువురు చర్చించారు.ప్రస్తుతం దేశంలో క్లిష్ట పరిస్థితులు ఉన్న నేపథ్యంలో ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సిన అవశ్యకత ప్రజాస్వామిక వాదులపై ఉన్నదని గుర్తు చేసుకున్నారు. చిన్నచిన్న అంశాలను పక్కన పెట్టి, భిన్నాభిప్రాయాలు గౌరవిస్తూనే విశాల ప్రజా ఆకాంక్షల మేరకు కలిసి పనిచేయాల్సిన అవసరముందని నారాయణ గుర్తు చేశారు.

## జిల్లా లో ఘనం గా విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం లు...



**కొల్లాపూర్, జూన్ 13 (నేటి సత్యం ప్రతినిధి)**ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగం గా 8వ రోజు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తం గా ఉన్న 560 ప్రాథమిక పాఠశాలలు, 125 ప్రాథమికోన్నత పాఠశాలల్లో నూతనం గా ఒకటో తరగతిలో నమోదైన దాదాపుగ 4000 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని పాఠశాలల ఉపాధ్యాయులు శుక్రవారం రోజు విజయవంతం గా నిర్వహించారని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ తెలియజేశారు. జిల్లా వ్యాప్తం గా ప్రాథమిక పాఠశాలలకు వచ్చిన చిన్నారులతో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నూతన విద్యార్థులకు స్వాగతం పలికి విద్యార్థులనుఉపాధ్యాయులు తమ ఒడిలో కూర్చో బెట్టు కొని అక్షరాలు దిద్దించే కార్యక్రమాలను విరివిరి గా నిర్వహించారని డీఈవో తెలియజేశారు అంగన్వాడీల నుండి 5000 మంది చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలకు రానున్నరని బడి ఈడు పిల్లలందరినీ గుర్తించి బడిలో చేర్చే కార్యక్రమం ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని డీఈఓ రమేష్ కుమార్ తెలియజేశారు.

ఈ అక్షరాభ్యాస కార్యక్రమాల్లో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్వాడి కేంద్రాల ఉపాధ్యాయు రాండ్లు , చిన్నపిల్లల విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ స్తులు పాల్గొన్నారు.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శనివారం 14 జూన్ 2025

# జాయ సేనాపతి చారిత్రక కాల్పనిక నవల

కొండయ బృందంతో కలిసి నాటకాలు వేస్తున్న జాయప.. ఒకనాడు కాకతీయ ఆస్థాన నర్తకి నీలాంబ దగ్గర తేలాడు. ఆమె ఆధ్వర్యంలో జరిగే నాట్యోత్సవం కోసం రాచనగరులో అడుగుపెట్టాడు. తమ రాజ్యంపై దాడిచేసి.. తనతండ్రిని ఓడించిన గణపతి దేవుణ్ని తొలిసారి చూడబోతున్నాడు. దాంతో చాలా ఉద్వేగంగా ఉన్నాడు ఆ ద్వీప రాకుమారుడు.

గణపతిదేవుని ప్రవేశంతో భట్రాజులు బృందగానం ప్రారంభించారు

"ఓం శ్రీ శ్రీ నమఃశివాయ.. నమఃరుద్రాయ
సకల గుణాలంకార.. పరనారీదూర
అనుమకొండ పురేశ్వరా సోమలదేవీ నిజేశ్వరా
దోర్బలభీమా రణరంగ రామా
వితరణకర్ణా శౌర్య సౌవర్ణా
పరహితాంజనేయా శౌచగాంగేయా
సత్యరత్నాకరా దుష్ట జనభీకరా
స్వామిద్రోహరగండ శ్రీశ్రీ కాకతి
వంశాబ్ధి కులచంద్రమా
శ్రీశ్రీశ్రీ రాయగజకేసరి బిరుదాంకి
శ్రీశ్రీశ్రీ గణపతిదేవ మహారాజులుంగారు
వేం చేయుచున్నారోహెూ! వేం చేయుచున్నారోహెూ..
వేం చేయుచున్నారోహెూ! వేం చేయుచున్నారోహెూ.."

భట్రాజుల స్తోత్రపాఠాలకుతోడు రుంజలు, బూరలు, తప్పెట్ల సంగీతహెూరు ఆ ప్రాంగణమంతా ప్రతిధ్వనిస్తుండగా, అందరూ విభ్రాంతిగా రెప్పవెయ్యకుండా చూస్తుండగా.. మహా మండలేశ్వరుడు, కాకతీయచక్రవర్తి శ్రీశ్రీశ్రీ గణపతిదేవుడు హుందాగా నడచివచ్చి, తన సింహాసనం వద్ద నిలబడ్డాడు. వెంటవచ్చిన లెంకలు వెనక్కి వెళ్లారు. ఆ హెూరు తగ్గాక ఆయన చేతులు జోడించి సభకు నమస్కరించాడు. అప్పుడు ఆయన వంక చూడటం అందరికీ ఎంతో ఉత్తేజంగా, కన్నుల పండువగా ఉంది. తిరుచూర్ణపు అంచున్న వెండిరంగు పట్టుపంచె కట్టి.. పైన బంగారు, ఎరుపు కలనేత కంచుకం ధరించి, వజ్ర వైడూర్యాలు పొదిగిన హారం, పొడుగైన ముత్యాలదండ ఎదపై కదలాడుతుండగా.. నడుముకు ఉత్తరీయం చుట్టి, దానిలో వజ్రాలపిడిగల చురకత్తి దోపాడు. ముఖాన విభూతిరేఖలపై నిలువు ఎర్రెర్రని బొట్టు. తలపై బంగారు రంగు తలపాగా.. నిండైన కోరమీసం. స్థిరపడిన యవ్వనంతో తుళ్లిపడుతున్న ఉత్కృష్టరూపం. రాజ్యభారం ఏమాత్రం కష్టం అనిపించనట్లుగా విశాలమైన నవ్వు.. ఆరడుగుల ఆజానుబాహువై.. స్థితప్రజ్ఞునిలా గోచరిస్తున్నాడు. ఎవరినైనా తనవైపు తిప్పుకోగల బలమైన వ్యక్తిత్వం.. శారీరక దృఢత్వంతో కలగలిసిన మానసిక పటుత్వం.. ముఖంలో తేజరిల్లుతుండగా, అన్నివైపులా తల తిప్పుతూ అందరినీ మధురస్మితంతో పలకరిస్తున్నట్లు చూస్తున్నాడు. 'భలే ఉన్నాడే! తెలివైన పరాక్రమశీలి కావచ్చు.. నాకు నచ్చాడు!!'.. జాయప పెదాలు అస్పష్టంగా కదలాడాయి. గణపతిదేవుణ్ని చూస్తూ కనురెప్పలు కదలిక మరిచాయి. ప్రాంగణ ఉత్తరభాగంలో ఉన్నతవేదిక. దానిపై సమున్నతంగానున్న వజ్ర వైడూర్య ఖచిత బంగారు సింహాసనంపై ఆయన ఉపవిష్టుడయ్యేవరకూ.. ప్రాంగణంలోని పెద్దలంతా నిలబడి చేతులుజోడించి, వినయంగా వంగి ఉన్నారు. ఆయన కూర్చుని చిరునవ్వుతో సైగ చేశాక.. అందరూ కూర్చున్నారు.

ఇది రాచరికపు సంప్రదాయం.

అది సాయంకాల సాంస్కృతిక కార్యకలాపం కాబట్టి కనీసపు రాచమర్యాదలు నిర్వహించారు. అదే ఉదయపు చక్రవర్తుల ప్రధాన సభా సమావేశమైతే పూర్తిస్థాయి రాచరికపు పద్ధతులు ఉంటాయి. ఇవి శివరాత్రి పర్వదిన సంరంభాలు కాబట్టి చక్రవర్తి కొంచెం విశ్రాంతిగా కనిపిస్తున్నారు. ఆయన మంత్రులు, ప్రధానులు, నియోగాధిపతులు.. తదితర అధికారవర్గాలు సాధారణ దుస్తులలో వచ్చి, విశ్రాంతిగా కూర్చుని.. తీరుబడిగా అందరితో ముచ్చట్లు చెబుతున్నారు. నగరులో ఉన్నవారు, రాచకార్యాలులేని ముఖ్యులు, కుటుంబాలతో తరలివచ్చారు. సాధారణ ప్రేక్షకుల్లో ఎక్కువగా రాచనగరు ఉద్యోగులు, వారి కుటుంబాలు ఉన్నాయి. ప్రాంగణం ఎక్కువగా కవులు, సాహితీవేత్తలు, స్థపతులు, శిల్పాచార్యులు, విద్యాప్రకాశకులు, నాట్యాచార్యులు, గాయకులతో కళా సాహితీ సమరాంగణంలా భాసిస్తున్నది.

చక్రవర్తి పట్టమహిషితో హాజరుకావడం.. ప్రధాన సభా సమావేశాలతో పోల్చితే తక్కువమంది ఉండటంతో అందరికీ చక్రవర్తి దంపతులను దగ్గరగా చూడటం ఉత్తేజంగా ఉంది. చక్రవర్తి కూడా అందరితో పరిహాసయుక్తంగా, కళాభిజ్ఞతతో మాట్లాడుతుండటం ఆ సాయంవేళ మరింత శోభాయమానంగా ఉన్నది.అక్కడ కొంచెం హడావుడిగా ఉన్నది.. కార్యక్రమ నిర్వాహకుడైన గుండయామాత్యులు మాత్రమే. ఆయన సైగ చేయగా రూకలసంచులు ఉంచిన బంగారు తళియ పట్టుకున్న అడపంధారి.. సింహాసనం పక్కకు వచ్చి వినయంగా నిలబడింది. చక్రవర్తి చూశాడు. నవ్వి..

"ఊ.. గుండయామాత్యులు అన్నీ సిద్ధం చేసినట్లున్నారు. కాస్త విశ్రాంతిగా మీ ఆసనంలో ఆసీనులుకండి!" అన్నాడు హాస్యస్ఫోరకంగా.

"నీలాంబ కంటే ఆయనే నాట్యం చేసేలా ఉన్నాడు ప్రభూ.." అల్లరిగా అన్నాడొక మంత్రి పుంగవుడు.

చక్రవర్తితోపాటు ప్రాంగణమంతా నవ్వులతో పరిమళించింది. గుండయామాత్యుడు నగుమోము తెచ్చిపెట్టుకుని రాజాజ్ఞను గౌరవించినట్లు ఆసనంలో కూర్చుని తిరిగి లేచాడు.

"నిజానికి వారు నాట్యగురువులు. నిర్వహణాధికారం ఇచ్చి వారి నాట్యకౌశలాన్ని మనం కోల్పోయామేమో.." అన్నాడు చక్రవర్తి. మళ్లా మందిరమంతా చిరునవ్వులు. జాయప ఆలోచన తిరిగి అక్కలవైపు మళ్లింది. చూపు అంతఃపుర ప్రాంగణ ద్వారంపైనే ఉన్నది. అప్పుడే అంతఃపుర ద్వారాలు తెరచుకున్నాయి. పట్టపురాణి శ్రీమతి సోమలదేవి అంతఃపుర అధికార మర్యాదలతో, దాసదాసీ పరివారంతో మరోసారి మందిరంలోకి వచ్చింది. ఈసారి ఆమె చేతిలో జ్యేష్ఠపుత్రిక గణపాంబ.

ఉద్విగ్నంగా లేచి వచ్చిన అంతఃపుర స్త్రీలను రెప్పవెయ్యకుండా చూశాడు జాయప. అక్కలు కనిపిస్తే.. వాళ్లను బంధవిముక్తులను చెయ్యమని మోకాళ్లపై వంగి చక్రవర్తిని ప్రార్థించాలని భావించాడు. ప్చ్.. నిరాశే ఎదురయ్యింది. అక్కలు అక్కడ కనిపించలేదు.

పరివారం ఆసనాల వద్ద ఆగిపోగా, సోమలదేవి చక్రవర్తి వద్దకు వచ్చి పక్కనున్న ఉచితాసనంలో కూర్చున్నది. తండ్రిని చూసిన చిన్నారి గణపాంబ తండ్రి వైపు దూకుతున్నది. ఆయన మరింత పుత్రికోత్సాహంతో కూతుర్ని అందుకుని ఒడిలో అదుముకున్నాడు.

జాయప గణపతిదేవుణ్ని, సోమలదేవిని జంటగా చూసి చాలా ఆశ్చర్యపోయాడు. రాజు, రాణి అంటే తన తల్లిదండ్రుల వయసులో ఉంటారని అతని అవ్యక్త అభిప్రాయం. కానీ, కాకతీయ చక్రవర్తి, ఆయన పట్టమహిషి పూర్తిగా చిన్నవాళ్లు. చక్రవర్తి తన బాబాయి కంటే చిన్నవాడు. బహుశా నాగంభట్టు, త్రిపుర వయసు ఉండొచ్చు. సోమలదేవి తన అక్కలకంటే ఎక్కువే పెద్దది. పెద్దక్క నీలాంబ కంటే చిన్నది కావచ్చు. అప్పుడే మరో ఆలోచన కూడా జాయప బుర్రలో మెరిసింది. గణపతిదేవుడు తనకు బావ కాగల వయసు వాడే. ఇలాంటి చక్రవర్తి తన అక్కలను వివాహమాడితే?! అక్కలు కూడా మహారాజు కుమార్తెలే కదా!? తప్పేముంది!! పైగా గణపతిదేవుడు అందగాడు. సోమలదేవి అందవిహీనం కాదుగానీ, మరీ మగరాయుడు. తన అక్కలు అందాల రత్నాలు.. వజ్రాల మెరుపు తీగెలు. బావుంది బావుంది!! ఈ ఆలోచన మనసంతా తేనెలూరించింది.

వెనకనుంచి నీలాంబ అతని వీపుపై తట్టింది.

"ఏమిటి జాయపా.. నవ్వుకుంటున్నావ్?" అన్నది.

అప్పుడొచ్చాడు ఇహ లోకంలోకి. మరోసారి కళాకారులను అందరినీ హెచ్చరించింది నీలాంబ.

అక్కలు కనిపిస్తే..
వాళ్లను బంధవిముక్తులను
చెయ్యమని మోకాళ్లపై వంగి
చక్రవర్తిని ప్రార్థించాలని భావించాడు. ప్చ్.. నిరాశే ఎదురయ్యింది.

గుండయామాత్యుడు లేచి..

"శివరాత్రి పర్వదిన ఉత్సవాల్లో భాగంగా కాకతీయ ఆస్థాననర్తకి నీలాంబ



బృందం ఈరోజు ప్రదర్శించే నృత్య కార్యక్రమం 'ప్రహ్లాద విజయం' ప్రారంభించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా మహామండలేశ్వరులవారిని కోరుతున్నాను.." అన్నాడు చేతులు జోడించి వినయంగా.

ఆయన నవ్వుతూ..

"ఊ.. శుభం.. ప్రారంభించండి!" అన్నాడు.

అందరూ చప్పట్లు కొడుతుండగా.. నీలాంబ వయ్యారంగా కదిలి తాంబూలపళ్లెరంతో పరిచారిక వెంటరాగా, వెళ్లి చక్రవర్తి ముందు వినయంగా ఇంచుక ఒయ్యారంగా తాంబూలం తీసి ఆయన చేతికి ఇచ్చింది. పన్నీరుకోర పైకెత్తి ఆయన పైనా, సోమలదేవి పైనా పన్నీరు చిలుకరించింది. చిన్నారి గణపాంబపై మరింత చిలుకరించింది. ప్రాంగణమంతా చప్పట్లతో మారుమోగింది. సంప్రదాయాన్ని గౌరవిస్తున్నట్లు ఇద్దరూ చిరునవ్వు నవ్వారు.

"నీలాంబా.. శివరాత్రి శుభాకాంక్షలు! రాజ్య ప్రజలంతా శివరాత్రి ఉత్సవాలను అంగరంగవైభవంగా జరుపుకొంటున్నారు. మరి రాచనగరులో మేము కూడా ఉత్సవాలు జరుపుకోవాలి కదా. మీ నాట్యమే మా ఉత్సవం.. ప్రారంభించండి!" అన్నాడు గణపతిదేవుడు.

ఆమె మరోమారు చక్రవర్తి దంపతులకు నమస్కరించి దిగి వస్తూ.. ఆమెవైపే చూస్తూ గుటకలు మింగుతున్న కవి గాయక సాహితీమూర్తులకు నమస్కరిస్తూ.. వారి ఆశీర్వాదాలు, కామప్రకంపనలు అందుకుంటూ.. నాట్యమండపానికి చేరింది. అనంతరం వాద్యఘటిక మోగింది. అప్పుడే సమయాన్ని తెలిపే ఘాముల ఘటిక కూడా సమాంతరంగా మోగింది. చక్రవర్తి తృప్తిగా తలపంకించాడు. నిర్దేశించిన సమయానికి కార్యకలాపం ప్రారంభమవడంతో గుండయామాత్యుడు, సోమలదేవి హాయిగా నిట్టూర్పు వదిలారు.రంగస్థలంపై మృదంగధ్వని.. దానితో నట్టువాంగ చిడుతలధ్వని కలిసి మనోహరంగా ప్రారంభం కావడంతో ప్రేక్షకులంతా రంగస్థలంపై దృష్టి నిలిపారు. లోపల రంగదేవతా పూజనం చేశారు నీలాంబ బృందం.

'శుక్లాంబర ధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్
సర్వ విఘ్నోప శాంతయే..
ఆంగికం భువనం యస్య వాచకం సర్వ వ్మాయం!
ఆహార్యం చంద్ర తారాది తం వందే సాత్వికం శివం!!'

రంగదేవతా పూజనం అయ్యాక తెర తొలగింది. మృదంగ దరువుతో రాగరంజితంగా ప్రారంభమైంది ప్రదర్శన. నీలాంబ గొప్పనర్తకి. తన కార్యకలాపాలన్నీ రాజనగరులో.. ముఖ్యంగా చక్రవర్తి సమక్షంలో ఉంటాయి. కాబట్టి అత్యుత్తమ స్థాయి కళాకారులనే ఆమె తన బృందంలోకి ఆహ్వానిస్తుంది. వారికి ప్రఖ్యాతులైన గురువులతో నిరంతరం నాట్యాభ్యాసం నిర్వహిస్తుంది. ఈ ఏడాది ఆమె దాదాపు పది నాట్య ప్రదర్శన అంశాలను సిద్ధం చేసుకుని ఉన్నది. హఠాత్తుగా ఒక నటుడు అదృశ్యం కావడం కంగారుపెట్టినా.. అనుకోకుండా జాయప లభించడం ఆమె బృందానికి అదనపు బలం.. అదనపు ఆకర్షణ కూడా!

ప్రహ్లాదుడుగా జాయప! పూర్తి ఆహార్యంతో ఉన్న జాయప నిజమైన ప్రహ్లాదుడిలా కళ్లు తిప్పుకోలేనంత అద్భుతంగా గోచరించాడు నీలాంబకు, తోటి నర్తకీ బృందానికి. అతని ముఖంలో అక్కలు కనిపించలేదన్న విషాదవీచికలు.. కనిపించీ కనిపించని ఏదో అసంతృప్తి! తప్పక వస్తారేమోనన్న ఆశ కలిగిస్తున్న సన్నని వెలుగు.. కలగలిసిన సహజ చాతుర్యంతో అందరినీ తనవైపు తిప్పుకొంటున్నాడు జాయప.

నాటకం సనకసనందనాది మునుల విష్ణుమూర్తి ప్రార్థనతో ప్రారంభమై.. రెండవ అంకం తెర తొలగగానే ప్రవేశించాడు ప్రహ్లాదుడు.. జాయప!!

"నారాయణ మంత్రం..
శ్రీమన్నారాయణ భజనం"..

నాట్యమండపమంతా దిగ్భ్రమతో మూగబోయింది..

ప్రహ్లాదుడు అనేవాడు ఇలాగే ఉంటాడేమో!? ఆ మహాభక్తుడే నిజంగా కాకతీయ నాట్యమందిరానికి వచ్చాడేమో!? ఆ ముఖంలో భక్తిభావం.. తన తండ్రిలోని రాక్షసత్వం తెలిసినప్పటి బాధ.. కలగలిసిన ముఖంతో ఆ పసివాడు.. రక్షించాల్సిందిగా నారాయణున్నే చూస్తున్నట్లు తనవైపే చూడటం.. గణపతిదేవుడు గుర్తించాడు.

# తీకు తీర లేవరా..

పంద్రాగస్టుకు వర్షం అడ్డొచ్చేది కనుక.. మా బళ్లో జనవరి 26 వేడుకలు గొప్పగా చేసేవారు. తరువాతి రోజుల్లో స్కూల్ డేనూ బాగా జరిపేవారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, పాటల పోటీలు.. వారంరోజుల ముందునుంచీ జరిగేవి. ఆటల పోటీలు కూడా అంతే! రెండు వారాల ముందునుంచే హడావుడి మొదలయ్యేది.మాబడిలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో.. మెయిన్ బిల్డింగ్ సరిపోయేది కాదు. ఊరివాళ్ల సహకారంతో నిర్మించిన ఓ పొడవాటి గుడిసెలో ఎనిమిదో తరగతి రెండు సెక్షన్లూ జరిగేవి. బయటి ప్రపంచం కనిపించేది గనుక మాకూ ఆ గుడిసే అద్భుతంగా ఉండేది. ఓ పొడవైన గుడిసెలో ఇండోర్ పోటీలు జరిగేవి. పోటీలు అయ్యేటప్పుడు మాకు మధ్యాహ్నం క్లాసులు ఉండేవి కావు. లంచ్ అవగానే.. ఆటలు మొదలు పెట్టేవారు. పోటీల విషయానికొస్తే ఒక్క పాటల్లో తప్ప.. నేను అన్నిట్లో పేరు ఇచ్చేదాన్ని. ఇలా అనేకంటే.. ముందు మా టీచర్లే నాపేరు రాసేవారు. వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో నాకే ఫస్ట్ ప్రైజ్ వచ్చేది. పోటీలున్న రోజుల్లో క్లాసులు పెద్దగా జరిగేవి కావు గనుక, లంచ్ అవర్లో ఇంటికి వచ్చి మరికొంత సేపు బిందాస్‌గా గడిపేవాళ్లం.

ఓసారి ఇలాగే ఇంటికి వచ్చాం. అక్క తొమ్మిది, నేను ఎనిమిదో తరగతిలో ఉన్నాం. అక్క స్నేహితులందరూ ఇంటికొచ్చారు. అమ్మ పెట్టిన కిచిడీ తిని.. ఇంటి వెనుక పెరట్లోకి దౌడు తీశాం. నేను నా సహజ లక్షణం ప్రకారం జామచెట్టు ఎక్కాను. ఆ చెట్టు ఏడాది పొడవునా విరగకాసేది. అక్క ఫ్రెండ్స్ అందరికీ పండ్లు తెంపి కిందికి విసిరేశాను. అందరూ కబుర్లు చెప్పుకొంటూ దూరంగా ఉండగా.. ఒక్క రోజారాణి అనే పక్కూరి అమ్మాయి మాత్రం ఆ చెట్టు కిందినుంచి కదల్లేదు. "రమా! నువ్వు చెట్టు దిగేదాన్క ఇక్కడ్నే ఉంట తియ్యి" అని నన్ను సంతోషపెడదామని చూసింది. నేనేం ఉబ్బిపోలేదు. "ఏంగాదు తియ్యి. నేను ఈ చెట్టు రోజుకు పదిసార్లు ఎక్కుత, దిగుత. కావాల్నంటే నువ్వు కూడా పో అక్కా!" అన్నాను. అక్క ఫ్రెండ్స్‌ను మనం కూడా 'అక్కా!' అనుట ధర్మమే కదా! ఆమె వదల్లేదు. అవీ ఇవీ మాట్లాడి చివరికి "రమా ఇవ్వాళ ఉపన్యాస పోటీల ఏం మాట్లాడుతవోయ్!" అని అడిగింది. అలాంటి విషయాల్లో నా సోయిలో నేనుండను. అడిగింది కదా.. అని నేను ప్రిపేర్ అయిన మ్యాటర్ అంతా నోటికి చెప్పేశాను. ఆ తరువాత చూడమని నా నోట్‌బుక్ కూడా ఆమెకు ఇచ్చాను. "అబ్బ! మంచిగ ప్రిపేర్ అయినవు గదబ్బా! నీకే ఒస్తది ఫస్ట్‌ప్రైజ్!" అని నన్ను మెచ్చుకున్నది. ఆ తర్వాత స్కూల్‌కి వెళ్లాం. మధ్యాహ్నం ఒంటిగంటకు వక్తృత్వ పోటీ మొదలైంది. అంశం..

'స్వాతంత్ర్యోద్యమంలో నా అభిమాన దేశ నాయకుడు'



అనుకుంటా. ముందు పదో తరగతి వాళ్లు, తరువాత తొమ్మిదో తరగతి వాళ్లు, ఆ తరువాత మా వంతు.. అంటే ఎనిమిదో తరగతి. కొందరు కాగానే.. 'రోజారాణి, నైన్త్ ఏ' అని పిలిచారు. వెంటనే మన సోదరి నడుచుకుంటూ వెళ్లి, మొత్తం నా పాయింట్స్ అన్నీ.. వరుసక్రమం కూడా మార్చకుండా చెప్పేసింది. గాంధీ మహాత్ముడు.. దక్షిణాఫ్రికాలో రైలు పెట్టెలోనుంచి బయటికి వెళ్లగొట్టబడటం, స్వదేశానికి రావడం, సహాయ నిరాకరణోద్యమం, దండి మార్చ్, రౌండ్ టేబుల్ సమావేశాలు, సత్యాగ్రహం, సబర్మతి ఆశ్రమం, అహింసే ఆయుధం.. ఇలా చెబుతూ పోతుంటే నేను తెల్లబోయి, ఆశ్చర్యపోయి, దిగ్భ్రాంతి చెంది.. ఎన్ని పర్యాయ పదాలున్నాయో అవన్నీ పొంది.. విభ్రమతో చూస్తూ ఉండిపోయాను. ఈ లోగా మనకూ కొద్దిమంది ద్రోణాచార్యులు ఉంటారు కదా! ఆ ముందు రోజు క్లాస్‌లో నేను చెప్పిందంతా ఆమె మాట్లాడుతుంటే.. 'అరె! రమ స్పీచ్ ఈమె మాట్లాడుతున్నదేంది?!' అనుకున్నారట. గాంధీ గురించి నేను చెబుదామనుకున్నవి ఇంకేమీ మిగల్లేదు. ఇంక నా బొంద.. నేనేం చెబుతాను? చెప్పినా ఆమె చెప్పిన తరువాత అవే చెబితే నాది కాపీ అవుతుంది. నాకు ఒకటే టెన్షన్! నేనేం చెప్పినా మా టీచర్లు.. 'ఇదేనా నువ్వు నేర్చుకున్నది?' అంటారేమోనని. అంత ఇదిలోనూ నాకు రోజారాణి తెలివికీ, జ్ఞాపకశక్తికీ ముచ్చటేసింది.నాకు ఒక్క ఇరవై నిమిషాలే టైం మిగిలింది. ఒక్క వేలు చూపించి బయటికి వచ్చి.. మాదే కాక పై తరగతులవాళ్ల ఉపవాచకాలు (నాన్ డిటైల్డ్ బుక్స్) కూడా తెచ్చుకుని 'ఝాన్సీ లక్ష్మీబాయి' గురించి కొంత సమాచారం సంపాదించాను. నా జన్మనామం ఝాన్సీ మరి! నా పేరు పిలవడానికి కొద్దిగా ముందు వచ్చి కూర్చున్నాను. నా పేరు పిలవగానే వెళ్లి ఝాన్సీ రాణి గురించి మాట్లాడాను. ఆమె పేరు మనూ తంబే అనీ, యుద్ధవిద్యలు నేర్చుకోవడం, భర్త చనిపోవడం, కొడుకును వీపుపై కట్టుకుని యుద్ధానికి వెళ్లడం.. ఇలా అప్పటికప్పుడు నేర్చుకున్నవన్నీ మాట్లాడేశాను. మొత్తానికి ఏదో 'కలిపి కొట్టరా కావేటి రంగా!' అన్నట్టయింది నా పని. చివరికి నాకు సెకండ్ ప్రైజ్ వచ్చింది. ఆ తరువాత మా అభిమాన గురువు వరదారెడ్డి సార్ నిజనిర్ధారణ జరిపి, విషయమంతా తెలుసుకున్నారు. ఆ అమ్మాయిని పిలిచి మందలించారు. పాపం.. ఆమెకు ప్రైజ్ కూడా రాలేదు. నన్ను పిలిచి.. "ఎందుకురా! అడిగినోళ్లకు, అడుగనోళ్లకుఅందరికీ చెప్పుడు? ఇప్పుడు జూడు, ఆ పిల్ల జెయ్యంగ నీకు ఫస్ట్ ప్రైజ్ రాకుండ బాయె! ఇంకొకసారి జెప్పినవంటే చూడు!" అని కోప్పడ్డారు. నేను ఏమాత్రం పశ్చాత్తాపం చెందకుండా.. "మనకు తెల్సింది నలుగురికి చెప్పాల్నని మీరే చెప్పిన్రు గద సార్!" అన్నాను. "నీ ఖర్మ!" అని తల కొట్టుకున్నాడు ఆయన. మా అక్క రోజారాణికి క్లాస్ పీకిందట. 'ఎహె! నేను రమను ఉత్తగనే అడిగిన! నేను కూడ శాన రాసుకొని నేర్చుకున్న!' అన్నదట. "ఎందుకు చెల్లే! నువ్వు నన్ను పిలిస్తె అప్పుడే దాన్ని మాతోపాటు దూరంగ తీసుకొని పోదును!" అని అక్క నన్ను కూడా తగురీతిలో మందలించింది. నేను అలాంటప్పుడు.. 'స్పీచ్ ఈజ్ సిల్వర్, సైలెన్స్ ఈజ్ గోల్డ్!' సూక్తిని పాటిస్తూ, వీలైనంత అమాయకంగా మొహం పెట్టి మాట్లాడకుండా ఉంటాను.

# దెబ్బకు దెబ్బ



మొగులుమీది పల్లెల ముప్పై ఇండ్లు ఉంటయి. అన్ని ఇండ్లకు ఒక్కటే కిరాణ దుకునం ఉంది. ఆయినె ఆడింది ఆట.. పాడింది పాట.. శెప్పింది ధర.. ఇచ్చిందే మాలు! ఆయినెను మాట అనడానికి లేదు. అట్లని సామాను కొనకుంట ఉండలేరు. ఆని ఇకమతులు.. జోకుట్ల గోల్‌మాల్ అన్ని దెలిశినా.. ఒక్కటే దుకునమాయె! ఊరోల్లంత గప్‌చిప్‌గ ఉందురు. కాదంటె ఉప్పుకారం గొనాల్నన్నా అడివిలకెల్లి ఆరేడు కోసులు నడిశి పోవాలె. ఆ ఊల్లెనే రాయబోసు అనే ఒక ముసలాయినె గూడ ఉంటుండె. ఆయినెకు జెరంత కండ్లు మస్కమస్క గనిపిత్తయి గని.. సర్వం దెల్శినోడు. సర్వం జూశినోడు. రెండు మూడు బర్లున్నయి.

పాలు, పెరుగు అమ్ముకుంట ఆల్ల కుటుంబం బతుకుతాంది. దీలె పండుక్కు పోలెలు జేసుకుందామని కొత్త కోడలు పిల్ల అడిగితే.. బెల్లం దెద్దామని దుకునంకు వోయిండు రాయబోసు. రాయబోసుకు కండ్లు జరంత మస్కగ కనిపిత్తయని దుకునపాయినెకు దెలుసు. కిలో బెల్లం ఇయ్యిమంట రాయబోసు అడుగంగనే.. కండ్లు కనవడయని ముప్పావు కిలో బెల్లం జోకి, కిలో అంట ఇచ్చిండు. రాయబోసు వోతుంటే.. "తాతా! పండుక్కు ఇంట్ల నెయ్యడుగుతాండ్లు! ఓ కిలో అంత నెయ్యి వంపు" అంట జెప్పిండు. "అట్లనే!" అంట రాయబోసు ఇంటికి వోయి.. నెయ్యి జోక్కొని దెచ్చిచ్చిండు. నెయ్యి గిన్నెను కాంటకేశిన దుకునపాయినె.. "అగో! గిది ముప్పావు కిలోనే ఉంది" అనంగనే, "మా ఇంట్ల బాట్లుగీట్లు ఉంటయా బిడ్డా! నువ్విచ్చిన బెల్లానికే మా కోడలు ఎత్తుగట్టి నెయ్యిచ్చింది. బెల్లం కిలంతుంటె నెయ్యి గూడ కిలంతనే ఉంటది" అంట జెప్పిండు. తేలు గుట్టిన దొంగోలె.. నోరు మూస్కోని రాయబోసుకు పైసలిచ్చిడు దుకునపాయినె.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శనివారం 14 జూన్ 2025

# పంటల బీమా.. అన్నదాతకు ఉంటుందా ధీమా..!

ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగినప్పుడు రైతుల్ని ఆర్థికంగా ఆదుకోవడానికి పంటల బీమాపథకాన్ని ప్రవేశపెట్టారు. 2019 ఖరీఫ్ నుంచి డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చారు. ఇది ఏపీ వరకు మాత్రమే పరిమితం. పంటల బీమా పథకానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఉచిత పంటల బీమా రైతుల్లో ధీమా పెంచింది. రాష్ట్రంలో సాగు చేస్తున్న ప్రధాన పంటలన్నింటికీ ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించింది. రుణాలు తీసుకునే రైతులకైనా, తీసుకోని వారైనా పంటల బీమా కింద ఒక రూపాయి చెల్లించి తాము పండిరచే పంటను బీమా చెల్లించుకోవచ్చు. రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామీణ వ్యవసాయ సహాయకుడు ఇ-పంటను నమోదు చేసే సమయంలోనే రైతు తన పేరును నమోదు చేయించుకోవచ్చు. దీంతో రైతులు పెద్దఎత్తున తమ పంటల్ని బీమా చేయించుకుంటున్నారు. 2018తో పోల్చుకుంటే 2021 బీమా చేయించుకున్న రైతుల సంఖ్య రెట్టింపు అయింది. 2018లో 16.69 లక్షల మందిగా ఉన్న రైతుల సంఖ్య ఇప్పుడు సుమారు 35 లక్షలు దాటినట్టు వ్యవసాయ శాఖ అంచనా. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడానికి నెల ముందు ప్రభుత్వం పంటల బీమా ప్రకటన ఇస్తుంది. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభమైనందున రైతులు విధిగా పంటల బీమా చేయించుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఇ-పంటలో నమోదు చేసుకోవడం అనివార్యం. రైతు భరోసా కేంద్రాల్లో చేయించుకోవాలి.

దీనికి ఆధార్ కార్డు కావాలి. సాగుదారుడి వివరాలు కావాలి. నోటిఫైడ్ ప్రాంతంలో నోటిఫై చేసిన వ్యవసాయ, ఉద్యాన పంటలకు మాత్రమే పంటల బీమా వర్తిస్తుంది. సాగుదారులందరూ గ్రామ సచివాలయంలోని వీఏఏ, వీహెచ్ఏ, వీఎస్ఏ, వీఆర్వో ద్వారా ఇ-పంటలో తమ పంటల్ని నమోదు చేయించుకోవాలి. కచ్చితమైన సమాచారం కోసం, ఏ పంటను సాగు చేశారో, ఎంత చేశారో తెలుసుకోవడానికి ఇది కచ్చితంగా ఉండాలని వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఉచిత పంటల బీమా అమలుతో బీమా చేయించుకునే విస్తీర్ణం కూడా పెరిగింది. 2018 లో 18.57 లక్షల హెక్టార్లుగా ఉన్న బీమా విస్తీర్ణం 2019 నాటికి 30.98 లక్షల హెక్టార్లకు చేరింది.

అంటే దాదాపు 168 శాతానికి పైగా పెరిగింది. 2021లో సుమారు 35 లక్షల హెక్టార్లకుపైగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు చేసే పంటలకు విడివిడిగా నోటిఫికేషన్లు ఉంటాయి. పంటల బీమా బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే స్వీకరించి వ్యవసాయ శాఖను నోడల్ డిపార్ట్మెంట్‌గా నియమించింది. దిగుబడి ఆధారంగా గుర్తించిన పంటలు (2021-2022లో) వరి, జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన, మినుము, పెసర, కంది, వేరుశనగ (ర్షాధారం, వర్షాధారితం కానిది), పొద్దు తిరుగుడు, ఆముదం, చెరకు, పత్తి, మిరప, పసుపు, కొర్ర, ఉల్లి వాతావరణం ఆధారంగా గుర్తించిన పంటలు- పత్తి, అరటి, పసుపు, ఎర్ర మిరప, దానిమ్మ, వేరుశనగ, టమాటా, బత్తాయి, దాక్ష.

**రెండు రకాల బీమాలు..**

రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా, పునర్ వ్యవస్థీకరించిన వాతావారణ ఆధారిత పంటల బీమా పథకాన్ని సవరించి రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ పథకంగా అమలు చేస్తోంది.

**రెండు రకాల బీమాలు దిగుబడి ఆధారిత, వాతావరణ బీమాలు అమల్లో ఉన్నాయి..**

జనరల్ క్రాప్ ఎస్టిమేషన్ సర్వే (జీసీఇఎస్) నిబంధనల ప్రకారం దిగుబడి ఆధారిత పంటల బీమా క్లెయిమ్స్‌ను, వాతావరణ ఆధారిత బీమా క్లెయిమ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేసే వాతావరణ డేటా ప్రకారం పరిష్కరిస్తారు. క్లెయిమ్స్ పరిష్కారానికి బీమా కంపెనీలపై ఆధార పడకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. పంట కోత ప్రయోగాలతో నిర్ధారణ- పంట కోత ప్రయోగాల ద్వారా వచ్చే దిగుబడి ఆధారంగా పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లిస్తారు. అకాల వర్షాలు, తుపానులు, వడగండ్ల వానల వల్ల జరిగే పంట నష్టాలకు, పంట కోసిన తర్వాత 14 రోజుల లోపు పొలంలో ఆరబెట్టిన పంటకు అంటే పనల మీద లేదా చిన్న చిన్న కట్టలుగా కళ్లాల్లో ఉన్నప్పుడు పంట నష్టం జరిగితే 72 గంటల్లోపల రైతువారి నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారాన్ని రైతు ఖాతాకు జమ చేస్తారు.

**వాతావరణ ఆధారిత పంటల బీమా:..**

ఈ పథకంలో వాతావరణ అంశాలైన వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి, తేమ వాటిల్లో హెచ్చుతగ్గుల ఆధారంగా అమలు చేస్తారు. ప్రతి జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా గుర్తించిన పంటలకు మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అమలు చేస్తారు. ఏపీ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ వారి వాతావరణ నివేదికను పరిగణలోకి తీసుకుని నష్టాన్ని అంచనా వేస్తారు. రైతుల సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 155251 నెంబర్‌కు ఉచితంగా ఫోన్ చేసి కనుక్కోవచ్చు. పంట కోత ప్రయోగాలు జనవరిలో పూర్తి అయిన వెంటనే ఫిబ్రవరిలో ప్రణాళిక శాఖ నుంచి నివేదికలు తీసుకుని మార్చి లేదా ఏప్రియల్ నెలలో బీమా పరిహారం నేరుగా ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు చెల్లిస్తారు.

పశువుల బీమా కోసం జగనన్న జీవక్రాంతి, పశుక్రాంతి, పశువుల బీమా పథకం అమల్లో ఉన్నాయి. గతంలో ఎకరానికి వరికి రూ. 7, 8 వందలు కట్టాల్సి వచ్చేది. ఇప్పుడది కేవలం ఒక్క రూపాయికే.. రైతులు పూర్తిగా ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలి. ఒక పంట పోతే మరోపంట పండిరచుకోవడానికి ఈ పథకం బాగా ఉపయోగపడుతుంది.

**రాష్ట్రంలో ప్రతి రైతునూ బీమా పరిధిలోకి తేవాలన్నదే లక్ష్యం**

రాష్ట్రంలో సాగుదార్లందర్నీ ఉచిత పంటల బీమా పరిధిలోకి తేవాలన్నది లక్ష్యమని వ్యవసాయ శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ చెప్పారు. ఏదైనా నష్టం జరిగినప్పుడు ఎటువంటి జాప్యం లేకుండా పరిహారానికి సంబంధించిన క్లెయిమ్స్‌ను పరిష్కరిస్తాం. దీనివల్ల రైతులు ఒక పంట నష్టపోతే తర్వాత పంట వేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

**ఈ పథకం సక్సెస్ కావాలంటే ఏమి చేయాలి**

ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలి. చాలా మంది రైతులకు ఉచిత పంటల బీమా పథకం ఉందని తెలియదు. కొందరికి అవగాహన ఉన్నా ఇది వచ్చేదా, చచ్చేదా అనే ధోరణిలో రైతులుంటున్నారు. అందువల్ల అధికారులు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలి.

ఇ-పంటలో నమోదు చేసే రోజే రూపాయి కట్టించుకుని బీమా చేయాలి. గ్రామ వ్యవసాయాధికారికి ఆయా గ్రామాల్లో ఉండే వాస్తవసాగుదెవరో తెలుసుగనుక ఆ ధృవపత్రాలు, ఈ ధృవపత్రాలంటూ చికాకు పెట్టకుండా నమోదు చేయాలి. పంట నష్టం అంచనా వేయడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా తక్షణమే ఇ-పంట ఆధారంగా నష్టాన్ని లెక్కించి రైతుల్ని ఆదుకోవాలి. నష్టపరిహారం, మదింపు హేతుబద్ధంగా ఉండాలి. నష్టం అంచనాకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**రైతుల కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో కొన్ని..**



1. రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతు కుటుంబాలు (26-11-2019 నాటికి) 45,82,505
. వీరిలో భూమి ఉన్న రైతు కుటుంబాలు : 44,57,732
. భూమి లేని కౌలు రైతు కుటుంబాలు : 1,24,773
. ఇప్పటి వరకు పంపిణీ చేసిన మొత్తం : రూ. 5,230.24 కోట్లు
. త్వరలో లబ్ధి పొందనున్న రైతు కుటుంబాలు : 2,14,538
2. ధరల స్థిరీకరణ నిధి : రూ. 3 వేల కోట్లు
3. ప్రకృతి విపత్తుల నిధి : రూ. 4 వేల కోట్లు
(ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు)
4. ముఖ్యమంత్రి అధ్యక్షతన అగ్రిమిషన్ ఏర్పాటు
5. ఆయిల్ ఫాం రైతుల గిట్టుబాటు ధరకు కేటాయించిన మొత్తం: రూ. 85 కోట్లు
6. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోల) సంఖ్య పెంపు: 171 నుంచి 271కి పెంపు
7. 45 వేల టన్నుల అరటి, 2 వేల టన్నుల మామిడి ఎగుమతి లక్ష్యం
8. బిందు సేద్యాన్ని 2.04 లక్షల హెక్టార్లకు పెంపు
9. రూ. 200 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో విత్తన, ఎరువుల పరీక్షా కేంద్రాలు
10. తెగుళ్ల బారినపడ్డ కొబ్బరి చెట్ల తొలగింపునకు చెట్టుకు రూ. 1,000 సాయం
11. సరుగుడు, సుబాబుల్, జామాయిల్ రైతులకు సాయం
12. రైతు దినోత్సవంగా వైఎస్ జయంతి (జూలై -8)
13. కౌలు రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల బిల్లు-2019
14. ఉచిత పంటల బీమా పథకానికి రూ. 2,163 కోట్లు
15. ఆక్వా రైతులకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్, 17 లక్షలకూ పైగా రైతులకు లబ్ధి
16. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబానికి రూ. 7 లక్షల సాయం
17. రైతులకు వడ్డీ లేని రుణాల పథకం
18. వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్డు ట్యాక్స్ రద్దు
19. శనగ రైతులకు క్వింటాల్‌కు రూ. 15 వందల చొప్పున మార్కెట్ వ్యత్యాస ధర చెల్లింపు
20. ఉచిత బోర్ల పథకం కింద 200 రిగ్గులను కొనుగోలుకు నిర్ణయం
21. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో శీతల గిడ్డంగి, వేర్‌హౌస్ ఏర్పాటుకు చర్యలు
22. త్వరలో సహకార రంగంలోని డైరీలకు పాలు పోసే రైతులకు లీటరుకు రూ. 4 బోనస్
23. సహకార సొసైటీల ఆధునీకరణ, అభివృద్ధికి రూ. 120 కోట్లు
24. ఇన్‌పుట్ సబ్సిడీ సకాలంలో అందేలా చర్యలు
25. త్వరలో చిరుధాన్యాల బోర్డు
26. ఆచరణలోకి రానున్న వ్యవసాయ ఉత్పాదకాల దుకాణాలు
27. త్వరలో బయోపెస్టిసైడ్స్ నియంత్రణ చట్టం
28. స్కూలు విద్యార్థుల కోసం స్థానిక రైతుల నుంచే కోడిగుడ్ల కొనుగోలుకు చర్యలు
29. టమాటా, ఉల్లి ధరల నియంత్రణకు పకడ్బందీ ఏర్పాట్లు
30. పగటి పూటే 9 గంటల విద్యుత్

ఆకుల అమరయ్య, సీనియర్ జర్నలిస్టు

# పండ్ల తోటల్లో చేపట్టవలసిన పనులు, సూచనలు..!

మామిడి పాదుల్లో కలుపు లేకుండా చేయాలి. ఆకు జల్లెడ గూడు కట్టు పురుగు కనిపిస్తే గూళ్ళను నాశనం చేసి క్వినాల్ ఫాస్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. లేత ఆకులు తినే ఆకుతేలు, బూడిద రంగులో ఉండే ముక్కు పురుగు, లేత ఆకుల నుండి రసం పీల్చే తేనె మంచు పురుగు, ఆకులను కత్తిరించే పెంకు పురుగు, రెమ్మ తొలిచే పురుగు, ఆకు తొలిచే పురుగుల ఉధృతిని గమనించి నివారణ చర్యలు చేపట్టాలి.




ఆకులపై వచ్చే ఆంత్రాక్నోస్ మచ్చలు, ఆకు అంచులను, చివరలను బూడిద రంగులోనికి మార్చే పెస్టలోషియా, ఆకులపై వచ్చే కుంకుమ రంగు మచ్చరోగం ఉధృతిని గమనించి అవసరమైతే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీ చొప్పున పిచికారి చేయాలి. ప్రధాన కొమ్మలపై నిద్రావస్థలో ఉన్న మొగ్గలు చిగురిస్తాయి. వీటిని తొలగించాలి. అరటి తోటలలో కలుపు లేకుండా జాగ్రత్తపడాలి. తల్లి మొక్క చుట్టూ ఉన్న పిలకలను ఎప్పటికప్పుడు కోసివేయాలి. ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే ప్రొపికొనజోల్ 0.1 శాతం లేదా టెబుకొనజోల్ ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 1.4 మి.లీ. ఒక లీటరు నీటికి కలపి రెండు మూడుసార్లు 25 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి. తెల్లచక్కెరకేళి రకానికి రెండవ దఫా ఎరువులు వేయాలి. నిమ్మలో ఎండుకొమ్మలను కత్తిరించి 1 శాతం బోర్డోమిశ్రమాన్ని పిచికారి చేయాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని లేత ఆకులపై పిచికారి చేయాలి. మంగునల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేక 1 మి.లీ. ప్రోపార్గైట్ లేదా ఇథియాన్ ఏ 1 మి.లీ. లేదా ఫెన్జాక్విన్ ఏ 1 మి.లీ. లేదా స్పైరోమెసిఫెన్ ఏ 0.8 మి.లీ. గోళీకాయ దశలో ఒకసారి మరియు 20 రోజుల తరువాత రెండవ సారి పిచికారి చేయాలి. కాండం మొదల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. కందెన మచ్చ తెగులు (గ్రీజీ స్పాట్) నివారణకు ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా టెబుకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.ామలో ఎండుతెగులు ఆశించిన చెట్లకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపిన మందు ద్రావణాన్ని చెట్టు మొదలు పాదుల్లో పోయాలి. పశువుల ఎరువుతోపాటు ఒక్కొక్క మొక్కకు 250 గ్రా. వేపపిండి-నులిపురుగుల గ్రుడ్లను ఆశించి నష్టపరిచే పాసిలోమైసెస్ లిలేసినస్ శిలీంద్రము 25 గ్రా. లేదా కార్బోఫ్యూరాన్ గుళికలు 60 గ్రా. వేయాలి. సపోటాకు అవసరాన్ని బట్టి నీటి తడులు ఇవ్వాలి. పూత మొదలయ్యేటప్పుడు మొగ్గ తొలుచు పురుగు నివారణకు వేపగింజల కషాయం 5% లేదా వేపనూనె (0.15%) 5 మి.లీ./లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నపుడు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి చిగుర్ల దశలో పురుగు మందులను మార్చి పిచికారీ చేయాలి. దానిమ్మ తోటల్లో అంతరకృషి చేసి, చెట్ల పాదుల్లో త్రవ్వకం చేసి కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేయాలి.

రేగులో కాయదొలుచు పురుగు నివారణకు పాలిట్రిన్ 1 మి.లీ. లేదా డెల్టామెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి 2-3 దఫాలుగా బఠాణి గింజ సైజు నుండి 10 రోజుల వ్యవధిలో అవసరం మేరకు మందులను కాయ పక్వానికి రావటం మొదలయ్యే ముందు వరకు పిచికారి చేయాలి.

బొప్పాయిలో సూక్ష్మధాతులోప నివారణకు 2.5 గ్రా. జింక్ సల్ఫేట్ మరియు 1 గ్రా. బోరాక్స్ లీటరు నీటికి కలిపి ఆకులపై పిచికారి చేయాలి. పండు ఈగ నివారణకు మిథైల్ యూజినాల్ ఎరలను ఎకరానికి 4%--%5 చొప్పున అమర్చాలి. బొప్పాయిలో జూలై-ఆగష్టు నెలల్లో పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. ఒక మొక్క నుండి సంవత్సరానికి 700-800 గ్రా. పపెయిన్ లభ్యమవుతుంది. పపెయిన్‌ను తీసిన కాయలను టూటీ ఫ్రూటీ తయారీకి ఉపయోగించవచ్చు. సీతాఫలంలో పిండినల్లి నివారణకు 1 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఆస్ట్రేలియన్ అక్షింతల పురుగులను (బదనికలు) తోటలలో వదలాలి. 50 గ్రా. ఫాలిడాల్ పొడి మందును చెట్టు పాదులో వేయాలి. ద్రాక్ష తోటలలో పక్షికన్ను మరియు బూడిద తెగలు కన్పించిన వెంటనే డైఫెన్‌కొనజోల్ 25% ఇ.సి. 0.6 మి.లీ./లీ. గాని లేదా టెబుకొనజోల్ 25.9 యం/యం ఇ.సి.- 0.25 మి.లీ./లీ. లేదా క్రిసోక్సిమ్ మిథైల్ 44.3% ఎస్.సి.-.6 మి.లీ./లీ. లేదా ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 25%టెబుకొనజోల్ (50%) 75 డబ్ల్యు.పి. 0.25 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉసిరిలో తామర పురుగు నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పనసలో కాయలను కోసిన తరువాత ఎండిన రెమ్మలను తీసివేసి కాండం మీద వెలుతురు పడే విధంగా కొమ్మలను కత్తిరించి మరల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 3 గ్రా. చొప్పున పిచికారి చేసుకొని ఎరువులను వేసి తడిపెట్టాలి.


తోటపంటలు: జీడిమామిడి తోటలలో జూలై నెలలో కొమ్మ కత్తిరింపులు చేయనట్లయితే ఈ నెలలో చేసుకోవాలి. జూలై నెలలో ఎరువులు వేయడం కుదరని పక్షంలో ఈ నెలలో వేసుకోవాలి. వర్షాధార జీడి తోటలలో మొక్కకు వేయవలసిన మొత్తం మోతాదు ఎరువులను ఒకేసారి వేసుకోవాలి. కొబ్బరి చెట్టుపైభాగము శుభ్రం చేసుకోవాలి. అవసరమైనచో నీరు పెట్టవలెను. కొబ్బరిపై ఆశించు ఎర్రముక్కు పురుగు, మొవ్వు కుళ్ళు మరియు నల్లమచ్చ తెగులు ఉనికిని పరిశీలిస్తూ ఉండాలి.

**ఎర్రముక్కు పురుగు యాజమాన్యము:** ఈ పురుగు ఆశించి చనిపోయిన మానులను సత్వరమే నరికి, చీల్చి తగులబెట్టాలి. ఎర్రముక్కు తల్లి పురుగులను గుంపుగా ఆకర్షించు కృత్రిమ ఎరను బక్కెట్లో ఉంచి, కొబ్బరి చెట్టు కాండమునకు 1 1/2 మీటర్ల ఎత్తులో అమర్చినచో, ఎర్రముక్కు తల్లి పురుగులు ఆకర్షితమయ్యి, బక్కెట్ లోపల గల విషాహారములో పడి చనిపోతాయి. సగం డొల్ల అయిన కాండములోని చెత్త, కుళ్ళు పదార్ధమును శుభ్రం చేసి, పుండుపై కోల్‌తార్ లేక జపాన్ బ్లాక్‌ను పూతగా పూయాలి. చెట్టు తొఱ్ఱను సిమెంట్, ఇసుక, కంకర రాళ్ళ మిశ్రమముతో పూడ్చినచో, చెట్టు బలంగా ఉండి, పెద్ద గాలులు వచ్చినపుడు పడకుండా ధృఢంగా ఉంటుంది.



**మొవ్వుకుళ్ళు తెగులు యాజమాన్యం:** మొవ్వుభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వుభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి.

**జీవనియంత్రణ పద్ధతి:** కొబ్బరి మొక్క మొవ్వుభాగంలో సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ టాల్క్ పొడిని వేయాలి. మొక్క వయస్సును బట్టి సంవత్సరం లోపు మొక్కకు 5 గ్రా. ఒక సంవత్సరం మొక్కకు 10 గ్రా. అదే విధముగా 2,3,4,5 మరియు 5 సంవత్సరముల కంటే ఎక్కువ వయసు గల మొక్కలకు 75,100,150,200 గ్రా. సుడోమోనాస్ టాల్క్ పొడిని వేయాలి. కాయకుళ్ళు సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వుభాగం తడిచేలా సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ కల్చర్ ద్రావణాన్ని పిచికారి చేయాలి. నల్లమచ్చ తెగులు యాజమాన్యం: కొబ్బరి కాండముపై ఎటువంటి గాయము కలిగించరాదు. ఈ తెగులు లక్షణాలు కాండముపై కనిపించిన వెంటనే, ఆ భాగముపై ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రపు పొడిని పేస్ట్‌గా తయారుచేసి పూయవలెను (50 గ్రా. పొడికి 25 మి.లీ. నీటిని కలిపిన పేస్ట్ తయారగును). తమలపాకు మొదటి సంవత్సరం తమలపాకు తోటలలో అవిశ మొక్కల మధ్య సాళ్లను చేసి సాళ్ల మధ్య మట్టిని చెక్కి అవిశ మొదళ్ల వద్దవేసి, కయ్యలు చేసి వాటి వద్ద 5 సెం.మీ లోతు 20 సెం.మీ దూరంలో ఎకరాకు 20,000 తమలపాకు తీగలను ఎన్నుకొని (6 నుండి 8 కణుపులు ఉండేటట్లు) నాటాలి. తీగలను నాటే ముందు 0.5 శాతం బోర్డో మిశ్రమం 250 పి.పి.ఎం. స్ట్రెప్టోసైక్లిన్ (250 మి.గ్రా లీటరు నీటికి) కలిపిన ద్రావణంలో 15-30 నిమిషాలు ముంచి శుద్ధిచేసి (100%×%20 సెం.మీ. దూరంలో) నాటుకోవాలి. విత్తనపు తీగను ఆరోగ్యవంతమైన తోట నుండి సేకరించాలి. తీగ నాటుటకు ముందే నీరు పెట్టడానికి అదే విధంగా మురుగు నీరు పోయే కాలువలను ఏర్పాటు చేసుకోవాలి. 8-10 మీ. పొడవు సాలుకు ఒక పులక కాలువ ఉండేలా చూసుకోవాలి. అవిశలో కాండం తొలుచు పురుగు నివారణకు దీపపు ఎరలను ఏర్పాటు చేయాలి. రెండవ సంవత్సరం తోటలలో మొదటి సంవత్సరపు తోటలలో చేపట్టిన పనులు చేయాలి. ఆకులను ప్రతి నెలలో ఒకసారి కోయాలి. దానితో పాటుగా తీగలను దింపకం చేయాలి.



క్యాబేజీ మరియు కాలీఫ్లవర్ (మధ్యకాలిక రకాల) నారును పోసుకొనే సమయం. కాప్సికం పాలీహౌస్‌లో సాగు చేసుకొనే కాప్సికం నారును నాటుకోవాలి. వంగ మరియు బెండ పంటలలో మొవ్వు మరియు కాయతొలుచు పురుగు నివారణకు తలవాల్చిన కొమ్మలను త్రుంచి, పుచ్చు కాయలను ఏరి నాశనం చేయాలి. ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా సైపర్ మెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటిలో కలిపి రెండుసార్లు 10 రోజుల వ్యవధిలో కాయలు కోసిన తర్వాత పిచికారీ చేయాలి. కందకు రెండవ పక్షంలో (80 రోజులకు) రెండవ దఫా 33 కిలోల నత్రజని, 33 కిలోల పొటాష్ ఎరువులు (72 కిలోల యూరియా, 55 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. అన్నబేధి 5 గ్రా., నిమ్మఉప్పు 1గ్రా., జింక్ సల్ఫేటు 3 గ్రా., మెగ్నీషియం సల్ఫేటు 3 గ్రా., ఎలిగారం (బోరాన్) 3 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి అవసరాన్ని బట్టి 10 రోజుల వ్యవధిలో 2 నుండి 3 సార్లు పంటపై పిచికారి చేయాలి. వర్షాకాలంలో ఆకుమచ్చ తెగులును గమనించినట్లయితే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. మునగ వార్షిక రకాలకు ఎకరానికి 250 గ్రా. గింజలను పాలిథీన్ సంచులలో గాని నేరుగా పొలంలో గాని విత్తుకోవాలి. పాలిథీన్ సంచులలో విత్తిన విత్తనాలను 35-40 రోజుల తర్వాత ప్రధాన పొలంలో నాటుకోవాలి. విత్తనాలు మొలకెత్తడానికి 10-15 రోజుల సమయం పడుతుంది. బహువార్షిక రకాలను కూడా ఈ నెలలో నాటుకోవచ్చు. బహువార్షిక రకాలను 5-8 సెం.మీ. మందం మరియు 90-100 సెం.మీ. పొడవు గల కొమ్మ కత్తిరింపుల ద్వారా వ్యాప్తి చేయవచ్చు. ఎకరానికి 160 కాండం ముక్కలు కావాలి. పెండలంలో నాటిన 4045 రోజుల తరువాత కూలీలతో కలుపు తీయించాలి. రెండవ దఫాగా ఎకరానికి 28 కిలోల యూరియా, 18 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసి తేలికపాటి తడి ఇవ్వాలి. చేమగడ్డలో వర్షాలు అధికమై గాలిలో తేమ అధికంగా ఉన్నప్పుడు ఆకుమచ్చ తెగులు త్వరగా వృద్ధి చెంది, ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. దీని నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రా. లేదా కార్బెండజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి లేదా మెటలాక్సిల్ ఎమ్.జడ్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి 20 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసి తెగులును అరికట్టవచ్చును. ఉల్లిలో బోదెలు 30 సెం.మీ. ఎడంలో చేసి బోదెకు రెండువైపులా 10 సెం.మీ. ఎడంలో నాటుకోవాలి. నారును 20 మి.లీ. మలాథియాన్ 10 గ్రా. కార్బెండజిమ్ 10 లీ. నీటిలో కలిపిన ద్రావణంలో 20 నిమిషాలు ముంచి నాటితే చీడపీడల బాధ తగ్గుతుంది. ఖరీఫ్ కాలంలో ఆగష్టు నెలలో మొదటి 15 రోజుల్లో, రబీలో డిసెంబర్ మొదటి పక్షంలో నాటుకుంటే మంచి దిగుబడులు వస్తాయి. కర్రపెండలం మొక్క చుట్టూ మొలిచిన కలుపును కూలీలతో తీయించి, మిగతా కలుపును ఎద్దులతో నడిచే గొర్రుతో లేదా పవర్‌వీడర్‌తోగాని అంతరకృషి చేయాలి. రెండవ పక్షంలో (నాటిన 60 రోజులకు) రెండవ దఫా ఎకరాకు 8 కిలోల నత్రజని మరియు 8 కిలోల పొటాష్ ఎరువులు (17.5 కిలోల యూరియా మరియు 13.5 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) మొక్కకు రెండువైపులా గుంతల్లో వేసి మట్టితో కప్పాలి. ఎరువులు వేసిన వెంటనే తేలికపాటి తడి ఇవ్వాలి. మొక్కకు బలంగా ఎదురెదురుగా వున్న రెండు కొమ్మలను ఉంచి మిగిలిన వాటిని తొలగించాలి. ప్రతి మొక్క చుట్టూ గొప్పు చేసి, మొక్క మొదట్లోకి మట్టిని ఎగదోయాలి. తెల్లదోమను నివారించడానికి డైమిథోయేట్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1 గ్రా. లేదా ప్రొఫినోఫాస్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిఫైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని 15%--%20 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

**పూల తోటలు:** గులాబి తోటల్లో వచ్చే నల్లమచ్చ మరియు ఆకు తినే పురుగు నివారణకు మచ్చలు ఆశించిన ఆకులను తీసివేసి కార్బెండజిమ్ 1 గ్రా. మరియు మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. చామంతిలో నీరు నిలువ ఉండకుండా చూడాలి. మట్టిని ఎగదోసి పైపాటుగా వాము పంటకు నేలను 2-3 సార్లు దున్ని తయారుచేసుకోవాలి. ఆఖరి దుక్కిలో ఎకరాకు 5 టన్నుల పశువుల ఎరువుతో పాటు, 15 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలి. పసుపులో కలుపుతీత, అంతర కృషి చేపట్టాలి. విత్తిన 30 రోజులకు మొదటి దఫా నత్రజని ఎరువు యూరియా రూపంలో ఎకరానికి 50 కిలోలు అదే మోతాదు వేపపిండితో కలిపి వేయాలి. అధిక తేమ శాతం వల్ల ఆశించే ఇనుపధాతు లోపమును 10 లీటర్ల నీటికి 50 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్/100 గ్రా. అన్నబేధిని 5 గ్రా. నిమ్మఉప్పుతో పాటు 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. ఆకులు ముదురు, లేత ఆకుపచ్చ చారలతో కనిపించినప్పుడు జింకుధాతు లోపముగా గుర్తించి లీటరుకి 5 గ్రా. జింక్ సల్ఫేట్‌ను 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి. పొగచూరు లక్షణాలతో నల్లి సోకినట్లయితే 3 గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 5 మి.లీ. డైకోఫాల్ లేదా 3 మి.లీ. జోలోన్ మరియు 0.5 మి.లీ. జిగురు లీటరు నీటికి కలిపి ఆకుల అడుగు భాగం తడిచేలా పిచికారి చేయాలి. ఆకుమచ్చ తెగులు ఆశించినట్లయితే తగు సస్యరక్షణ చేపట్టాలి. మిరపలో సాలు తోటలకై రెండవ వారం వరకు విత్తనాన్ని ఎదబెట్టుకోవచ్చును. జూలైలో ఎదబెట్టిన సాలు తోటల్లో ఒత్తు పీకి, పాదుల మధ్య 30-45 సెం.మీ. దూరం ఉండేటట్లు చూడాలి. మొదటి దఫా ఎరువులను (65 కిలోల యూరియా, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. ఆరువారాల వయస్సుగల నారును ప్రధాన పొలంలో నాటుకోవాలి. సూటి రకాలైతే పాదుకు రెండు మొక్కలు, సంకర రకాలైతే పాదుకు ఒక మొక్క చొప్పున నాటుకోవాలి. సాళ్ళ మధ్య 75 సెం.మీ., పాదుల మధ్య 30-45 సెం.మీ. ఎడం ఉండేటట్లు చూసుకోవాలి. నాటుటకు 10 రోజుల ముందే పొలంచుట్టూ 2-3 వరుసలలో జొన్న/ మొక్కజొన్నను రక్షక పంటగా విత్తుకోవాలి. పొలంలో అక్కడక్కడ ఆముదం, బంతి మొక్కలను ఆకర్షక పంటలుగా వేయాలి. నారువేర్లను ఇమిడాక్లోప్రిడ్ (5 మి.లీ./10 లీ.) మరియు కార్బెండజిమ్ (10 గ్రా./10 లీ.) కలిపిన మందు ద్రావణంలో 20 నిమిషాలు ముంచిన తరువాత నాటుకోవాలి.

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శనివారం 14 జూన్ 2025

# సర్వైకల్ క్యాన్సర్ రాకుండా..



డాక్టర్ గారూ నమస్తే. సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్ ఏ వయసులో వేసుకోవాలి. ఇలాంటి క్యాన్సర్ నిరోధక వ్యాక్సిన్లు మార్కెట్‌లో ఇంకేమైనా ఉన్నాయా? ఎంత ఖర్చు అవుతుంది? ఎక్కడ లభిస్తాయి?

సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్లను తొమ్మిదేళ్ల నుంచి పదిహేనేళ్లలోపు ఆడపిల్లలైతే.. రెండు డోసులు వేయించాలి. తొలిడోసు తర్వాత ఆరునెలలకు మరో డోసు వేస్తారు. ఒక్కో డోస్ రెండు వేల దాకా అవుతుంది. పెద్దవాళ్లు కూడా వేయించుకునే వీలుంది. నిజానికి, సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్‌ను 45 ఏళ్ల వయసులోనూ తీసుకోవచ్చు. కాకపోతే, పెళ్లికి ముందు అయితే మంచిది. ఎందుకంటే, ఈ క్యాన్సర్ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) వల్ల వస్తుంది. ఇది సంభోగం ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. హెచ్‌పీవీలో చాలా రకాలు ఉంటాయి. అలా అని, అన్నిటి వల్లా క్యాన్సర్ రాదు. హైరిస్క్ హెచ్‌పీవీ వల్ల మాత్రమే క్యాన్సర్ వస్తుంది. శరీరంలో ఉండేది మామూలు వైరసా, హైరిస్క్ వైరసా అనేది బయటికి తెలియదు కాబట్టి, లైంగిక జీవితం ప్రారంభించకముందే ఈ వ్యాక్సిన్లు తీసుకుంటే మంచిది. ఇవి వేయించుకున్నా సరే.. పెళ్లయ్యాక లేదా సెక్స్ జీవితం ప్రారంభించిన మూడేళ్ల తర్వాత పాప్‌స్మియర్ తప్పకుండా చేయించుకోవాలి. పదిహేను దాటాక అయితే, మొదటి డోసు తర్వాత రెండు నెలలకు ఒకటి, ఆరునెలలకు మరొకటి చొప్పున మూడు డోసులు తీసుకోవాలి. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా దాదాపు 80 శాతం వరకూ ఇవి నియంత్రించగలవు. మిగతా క్యాన్సర్లకు ఎలాంటి వ్యాక్సిన్లూ అందుబాటులో లేవు. ఏ వయసు వాళ్లయినా వేసుకోగలిగే మరో వ్యాక్సిన్ హెపటైటిస్-బి. ఇది లివర్ క్యాన్సర్ రాకుండా అరికడుతుంది. కామెర్లతో వచ్చే ఇన్‌ఫెక్షన్ కారణంగా ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. హెపటైటిస్-బి పరీక్ష నెగెటివ్ వస్తే ఈ డోస్ వేయించుకోవచ్చు.

# రైతుకు రొక్కం.. చేనుకు శోభ!



మా నాన్న భద్రయ్య హెడ్ మాస్టర్. సొంతూరు కరీంనగర్ జిల్లా చొప్పదండిలో మాకు యాభై ఎకరాల సేద్యం ఉంది. కూలీలు ఉన్నా కుటుంబ సభ్యులు కూడా కష్టపడక తప్పదు. చదువుకునే రోజుల్లో నేనూ పొలానికి వెళ్లేదాన్ని. అప్పట్లో ఇన్ని పనిముట్లు లేవు. ఇన్నిన్ని వంగడాలు లేవు. నేను హైదరాబాద్‌లోని రెడ్డి ఉమెన్స్ కాలేజీలో ఇంటర్ చదివాను. అప్పట్లో హైదరాబాద్‌లో మత ఘర్షణల వల్ల చాలా రోజులు కాలేజ్ మూసేశారు. క్లాసులు సక్రమంగా జరిగేవి కాదు. దీంతో ఎంసెట్ సరిగా రాయలేకపోయాను. చదివితే వ్యవసాయ శాస్త్రమే చదవాలనే పట్టు దలతో డిగ్రీలో చేరలేదు. ఎంసెట్ రెండో ప్రయత్నంలో మంచి ర్యాంక్ వచ్చింది. బీఎస్సీ (అగ్రికల్చర్)లో చేరాను. రెండో సంవత్సంలో ప్లాంట్ బ్రీడింగ్ పరిచయమైంది. కొత్త వంగడాల గురించి ఇందులో ఉంటుంది. పీజీలో ప్లాంట్ బ్రీడింగ్ చదవాలంటే ఎంట్రన్స్‌లో మంచి ర్యాంక్ రావాలి. అందుకే పట్టుదలగా చదివాను. ఫస్ట్ ర్యాంక్ సాధించాను. ఎమ్మెస్సీలో ప్లాంట్ బ్రీడింగ్ స్పెషలైజేషన్ చేశాను. సీఎస్ఐఆర్ జేఆర్ఎఫ్ రీసెర్చ్ ఫెలోషిప్ వచ్చింది. ధార్వాడ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ సైన్సెస్‌లో చేరాను. పొద్దుతిరుగుడు పంటలో పేరెంటల్ లైన్స్ (ఆడ, మగ) సాగు మీద పరిశోధన చేశాను. మూడేళ్లలోనే పీహెచ్‌డీ పట్టా సాధించాను.

### వరంగల్ కంది

పీహెచ్‌డీ పూర్తికాగానే మండల వ్యవసాయ అధికారిగా ఉద్యోగం వచ్చింది. మూడేళ్ల తర్వాత ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సైంటిస్ట్ కొలువు వరించింది. నన్ను ప్రత్యేక బాధ్యతలతో వరంగల్‌లోని రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌కు పంపారు. అప్పట్లో ఇంత నీటి లభ్యత లేదు. ఆరుతడి పంటలే ఎక్కువ. కంది చేలు వైరస్‌ను తట్టుకోలేకపోయేవి. తక్కువ దిగుబడి పంటలనే రైతులు సాగు చేసేవారు. అధిక రాబడినిచ్చే, వైరస్ తెగుళ్లను తట్టుకునే కొత్తరకం వంగడాలపై అక్కడ పరిశోధన జరిగేది. నేనూ భాగస్వామిని అయ్యాను. డబ్ల్యూఆర్‌జీఈ93, డబ్ల్యూఆర్‌జీఈ97, డబ్ల్యూఆర్‌జీ255 వంగడాలను అభివృద్ధి చేశాం. తెలంగాణ రైతులు అత్యధికంగా సాగు చేస్తున్నది ఈ కంది వంగడాలనే. ఆపైన కరీంనగర్‌లోని మొక్కజొన్న పరిశోధనా స్థానానికి బదిలీ అయ్యాను. ఇక్కడ ఎండు తెగులును తట్టుకునే హైబ్రిడ్ మొక్కజొన్న కేఎన్ఎంహెచ్4010131, యాసంగిలో తక్కువ కాలంలో దిగుబడి నిచ్చే కేఎన్ఎంహెచ్ 4010141 పేరెంటల్ లైన్స్‌ని అభివృద్ధి చేశాం.

### నెంబర్ వన్ సీడ్

పొలాసలోని రీజినల్ అగ్రికల్చర్ రీసెర్చ్ సెంటర్‌లో అసోసియేట్ బ్రీడర్‌గా వరి వంగడాలపై పరిశోధన చేశాను. ఉల్లికోడు పురుగు వల్ల ఎక్కువగా నష్టపోతున్నామని రైతులు చెప్పారు. ఈ సమస్యకు పరిష్కారంగా తక్కువ వ్యయంతో, అధిక లాభాలిచ్చేలా కొత్త వంగడాల రూపకల్పనకు పూనుకున్నది మా బృందం. రెండేళ్లు కష్టపడి 'ప్రద్యుమ్న' రకం తయారు చేశాం. ఇది తక్కువ కాల పరిమితిలో మంచి దిగుబడిని ఇస్తుంది. వానకాలం, యాసంగి పంటగా వేసుకోవచ్చు. ఉల్లికోడును తట్టుకుని అధిక దిగుబడినిచ్చే 'బతుకమ్మ' రకం వరి వంగడాన్నీ మేమే అభివృద్ధి చేశాం. సన్న వడ్లలో 'జేజీఎల్ 24423' రకం వంగడాన్ని అభివృద్ధి చేశాం. ఈ రకం వరిని సాగుచేస్తే మొక్క పడిపోదు. గింజ రాలిపోదు. సన్న వడ్లలో అధిక దిగుబడినిచ్చే 'కేఎన్ఎం1638' వంగడాన్నీ అభివృద్ధి చేశాం. మన రైతుల ప్రాధాన్యం ఈ వరి వంగడాలే. తెలంగాణలో సాగు అవుతున్న వరిలో కేఎన్ఎం1638, జేజీఎల్24423లే ఎక్కువ.

### బ్రీడ్ లీడర్

అయిదేళ్ల క్రితం.. నర్సాపూర్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌కు సీనియర్ సైంటిస్ట్‌గా బదిలీ అయ్యాను. ఇక్కడ ఆగ్రో ఫారెస్ట్రీలో రీసెర్చ్ చేస్తున్నాను. ట్కట్కప్లై ఉడ్ పరిశ్రమ దేశంలో శరవేగంగా ఎదుగుతున్నది. ఆ కంపెనీలకు కావాల్సిన చెక్క మన దగ్గర అందుబాటులో లేదు. మన వేప ఉద్యాన సాగుకు అనువైంది కాదు. కొమ్మలు ఎక్కువగా ఉండటం వల్ల దిగుబడి తగ్గుతుంది. కొమ్మలు కత్తిరించడం రైతుకు సమస్యే. వీటిని అధిగమించేందుకు మలబార్ వేపతో ఎన్‌టీపీఎంబీ01 అనే మ్యూటెంట్ (ఉత్పరివర్తనం చెందించిన) వేపను అభివృద్ధి చేశాను. ఈ వేపచెట్టు నిలువుగా పెరుగుతుంది.

కొమ్మలు వాటంతట అవే రాలిపోతాయి. తెలంగాణలో ఉద్యాన పంటలు పెరుగుతున్నాయి. టమాట, వంగ లాంటి మొక్కల పెంపకానికి ఊతంగా నిలువు కర్రల సాయం అవసరం అవుతుంది. ఇప్పటి వరకు మన రైతులకు ఈ సమస్యపై అవగాహన లేదు. భవిష్యత్ అవసరాల కోసం దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సేకరించిన పద్దెనిమిది వెదురు జాతులను నర్సాపూర్ అగ్రికల్చర్ రీసెర్చ్ స్టేషన్‌లో పెంచుతున్నాం. ఉద్యాన పంటల సాగులో వీటి ఉపయోగాన్ని అధ్యయనం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాల కోసం టిష్యూ కల్చర్ ద్వారా కొత్తరకం వెదురు మొక్కను అభివృద్ధి చేసే పనిలో ఉన్నాను. తెలంగాణ రైతులకు ఇది మా కానుక.

# తమిళనాట.. తెలుగు రుచుల ఊట



పక్కపక్కనే ఉన్నా రెండు బావుల్లోని నీళ్ల రుచులు వేరువేరుగా ఉంటాయి. ఇరుగుపొరుగే అయినా తమిళ వంటలకు, తెలుగు విందులకు ఎంతో తేడా. ద్రవిడ దేశపు సాంబారు ఇడ్లీ ఎంత నచ్చినా, రోజూ తింటే బోరే. మామిడికాయ తొక్కు మీదా, కారం పొడులూ, కజ్జికాయల మీదా ప్రాణం లాగుతూనే ఉంటుంది. చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లకు ఆ లోటు ఏమాత్రం తెలియకుండా చేస్తున్నారు 'ఆంధ్రా డెలికసీ' యజమాని సౌజన్య ధనాల. తమ తెలుగు రుచుల విశేషాల్ని 'జిందగీ'తో పంచుకున్నారిలా%
తరాల క్రితమే చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లం మేం. మా వారిది కర్నూలు జిల్లా బనగానపల్లె. ఆయన ఇక్కడే ఐటీలో ఉద్యోగం చేస్తారు. నిల్వ పచ్చళ్లు పెట్టడంలో, పొడులు చేయడంలో చేయితిరిగిన మనిషి మా అత్తగారు. మా కోసం రకరకాల పదార్థాలు చేసి పంపేవారు. వాటిని మేం తినడమే కాదు, చుట్టుపక్కల వాళ్లకూ పంచేవాళ్లం. వాళ్లంతా ఆ రుచిని ఎంతగానో మెచ్చుకునేవారు. నేను న్యూజిలాండ్‌లో ఎంబీఏ చేశాను. గతంలో ఓ ఐటీ కంపెనీ హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసేదాన్ని. పని ఒత్తిళ్లు, వృత్తి పట్ల అసంతృప్తి కారణంగా.. రెండేళ్లకన్నా ఎక్కువ కాలం కొనసాగలేక పోయాను. ఉద్యోగానికి స్వస్తి పలికాను. తొలినుంచీ నాకు సొంతంగా వ్యాపారం చేయాలని ఉండేది. దాంతో మా అత్తగారు పంపే పచ్చళ్లు, పొడులు, పిండివంటలను ఓ బ్రాండ్ కింద అమ్మితే ఎలా ఉంటుంది? అనిపించింది. ఆయనకూ ఐడియా నచ్చడంతో అత్తగారితో మాట్లాడాం. ఆవిడ కూడా ఉత్సాహం చూపారు. అలా, 2017లో 'ఆంధ్రా డెలికసీ' ప్రారంభించాం.






### మంచి ఆదరణ

నలుగురికీ తెలిసేలా ఒక బ్రాండ్ సృష్టించడంలోనే ఏ వ్యాపార విజయమైనా దాగి ఉంటుంది. అందుకే తొలి రోజుల్లో ఎక్కడ ఎగ్జిబిషన్ జరిగినా మా ఉత్పత్తులతో వెళ్లేవాళ్లం. సింగపూర్ వరకూ తీసుకెళ్లాం. ఇంకా కావాలంటే ఆన్‌లైన్ ఆర్డర్ పెట్టుకోవచ్చని చెప్పేవాళ్లం. అయితే, దీనివల్ల పదార్థాలు బాగా వృథా అయ్యేవి. ఒకసారి పాతిక కేజీల దాకా పచ్చడి మిగిలిపోయింది. అనాథా శ్రమంలో ఇచ్చాం. తర్వాత నుంచి ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లాంటి వేదికల ద్వారా ప్రకటనలు చేశాం. ఆ ప్రచారం విజయవంతమైంది. మా సంస్థ ద్వారా ఆవకాయ, గోంగూర, ఉసిరికాయ పచ్చళ్లతో పాటు.. పప్పుల పొడి, నల్లకారం, గవ్వలు, పూత రేకులు, హల్వా లాంటివి అమ్ముతున్నాం. వెబ్‌సైట్‌లో వీటి వివరాలు ఉన్నాయి. అవి కాకుండా వంకాయ, చిక్కుడుకాయ, క్యాలీ ఫ్లవర్ తదితర కూరగాయలతోనూ నిల్వ పచ్చళ్లు పెడతాం. నెలకు కనీసం పాతిక కిలోల పచ్చళ్లు విక్రయిస్తాం. అన్నీ కలిపి లక్షా లక్షన్నర దాకా అమ్మకాలు జరుగుతాయి. కృష్ణాష్టమి, దసరా, దీపావళిలాంటి పండుగలప్పుడు విభిన్న రకాల స్వీట్ల కలగలుపుగా మేం అందించే స్పెషల్ ప్యాక్‌లు చాలా మందికి నచ్చు తున్నాయి. అమెరికా, దుబాయ్, సౌతాఫ్రికాలాంటి చాలా దేశాలకూ పార్సిల్స్ పంపుతున్నాం. ప్రస్తుతం ఉన్న మా స్టోర్‌ను మరింత పెద్దది చేసి సాయంత్రాలు పునుగులు, మిర్చీబజ్జి, ఉగ్గాణి లాంటివి అమ్మాలనుకుంటున్నాం. చెన్నపట్నం ప్రజలకు మరిన్ని తెలుగు రుచులను అందించడమే లక్ష్యంగా ముందుకెళు తున్నాం. 'మీ మిఠాయిలు రుచి చేసిన ప్రతిసారీ సొంతూరికి వెళ్లిన భావన కలుగుతుంది' అంటుంటారు చాలామంది.

# గోరింటాకు చేతులు కాళ్లకే కాదు.. ఇప్పుడు వీపు దాకా పాకేసింది!



గోరింటాకు అరచేతిలో పండితే అందం. కాళ్లను చుడితే ముస్తాబు. అదే రవికగా మారిపోతే.. వీపునూ చేతులనూ అలంకరిస్తే.. కొత్త ట్రెండ్! అవును.. ఇప్పుడు బ్లౌజ్ మెహందీ సరికొత్త ట్రెండ్. అతిసాదా అలంకరణ నుంచి నిండైన నగల డిజైన్ల దాకా ఎన్నో రకాలు.. మెహందీ రవికల్లో కనువిందు చేస్తున్నాయి.మెహందీ ఫంక్షన్ ఎంత ఘనంగా చేసుకున్నా, గోరింటాకులో ఎన్ని కొత్త డిజైన్లు ప్రయత్నించినా.. అలంకరించేది కాళ్లకూ, చేతులకేగా! ఎక్కడ చూసినా, ఎన్నేళ్లు గడిచినా ఇంతేనా.. అనుకునే ఆధునిక పెళ్లి కూతుళ్ల కోసం మెహందీ డిజైనర్లు సరికొత్త కాన్సెప్ట్‌తో ముందుకొచ్చారు. చూడగానే వావ్ అనిపించేలా, కళ్లతో చూస్తే కాదనలేని విధంగా కొంగొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. బ్లౌజ్ మెహందీ డిజైన్లు నేటి తరం పెళ్లి కూతుళ్ల బ్యాక్‌లెస్ జాకెట్లకు కొత్త అలంకారం.

**ఎన్నో ఎన్నెన్నో..** మెహందీలో ఉన్నట్టుగానే ఇందులోనూ ఎన్నో రకాల డిజైన్లు అందాలొలికిస్తున్నాయి. విభిన్న మోటిఫ్ ప్రింట్లతో అచ్చం నిజం బ్లౌజ్‌లా కనిపించేలా, వెనక బటన్లు, అంచువెంట వేసే పూసలు, లేసులను కూడా అచ్చు గుద్దినట్టు ఇందులో చూపిస్తున్నారు కళాకారులు. వీపు మీద టాజిల్స్ వేలాడినట్టు, చిన్ని గంటలు వరుస కట్టినట్టూ కనికట్టు చేస్తున్నారు. ఆడపిల్లలకు వర్క్ బ్లౌజుల మీద ఉండే ఇష్టాన్ని గమనించి గ్రాండ్‌గా ఎంబ్రాయిడరీ వర్క్ చేసినట్టు అనిపించే డిజైన్లనూ ఆవిష్కరిస్తున్నారు. పూలు, లతలు, మామిడి పిందెలు, ఏనుగులలాంటి మోటిఫ్‌లను ఇందుకోసం వాడుతున్నారు. వీపు మీద, చేతుల మీద నాజూగ్గా వచ్చే జాలీ వర్క్ ముద్దు గుమ్మలను మరింత ముగ్ధ మనోహరంగా చూపిస్తుంది.

మరింత సునిశితంగా ఉండే నగల డిజైన్లను చేయి తిరిగిన కళాకారులు ఈ బ్లౌజ్ మెహందీలో మెరిపిస్తున్నారు. చీరతో పాటు ఫ్యాషనబుల్ డ్రెస్సుల మీదకీ నప్పేలా మాడ్రన్ జువెలరీ డిజైన్లతోనూ మెహందీని పెడుతున్నారు. బ్యాక్ ఓపెన్ బ్లౌజ్‌ల కోసం పల్లకీ తరహా డిజైన్లు అదుర్స్ అనిపిస్తున్నాయి. చేతులకు ఒకరకంగా, బాడీకి మరోరకంగా వచ్చే డిజైన్లు ఎక్కువ మందికి ఫేవరెట్‌గా ఉంటున్నాయి. బ్యాక్‌లెస్ కాకుండా స్లీవ్‌లెస్ మాత్రమే వేసుకునే వాళ్లకోసం అరచేతిలో మొగ్గ తొడిగిన గోరింటకు మ్యాచింగ్‌గా చేతులకూ డిజైన్‌ను వేస్తున్నారు. ఇవైతే పెళ్లికూతుళ్లకే కాదు, విడిగా ఈవెంట్లకు వేసుకునేందుకూ నప్పుతాయి. ఇక నుంచీ అరచేత మాత్రమే కాదు అందాల వీపుమీదా గోరింట మొగ్గ తొడుగుతుందన్న మాట!

RNI : TGTEL/25/A1015
నేటి సత్యం
శనివారం 14 జూన్ 2025

# అలాంటి పాత్ర కోసం బేబమ్మ ఆరాటం..!



ఉప్పెన సినిమాతో సూపర్ పాపులర్ అయిన బేబమ్మ అదేనండి కృతి శెట్టి వరుస ఫ్లాపులు షాక్ ఇవ్వడంతో అమ్మడి తన ప్లాన్ మొత్తం మార్చేయాలని అనుకుంటుందట. ఉప్పెన నుంచి రీసెంట్ గా వచ్చిన కస్టడీ వరకు చేసిన అరడజను సినిమాల విషయంలో అమ్మడు చాలా పొరపాట్లు చేసింది. మొదటి 3 సినిమాలు హిట్టైనా ఆ తర్వాత సినిమాలన్నీ ఫలితాల విషయంలో షాక్ ఇచ్చాయి. మళ్లీ ఉప్పెన లాంటి హిట్ పడితే కానీ కృతి కెరీర్ జోష్ అందుకోదు. అయితే ఇన్నాళ్లు గ్లామర్ విషయంలో కాస్త ఆలోచించిన బేబమ్మ ఇప్పుడు అందుకు కూడా రెడీ అంటుంది.కృతిలో ఈ మార్పు ఎలా వచ్చింది ఎందుకు వచ్చింది అన్నది పక్కన పెడితే బేబమ్మ మారిపోయింది అన్నది తెలియాలంటే అమ్మడి ఫోటో షూట్స్ చూస్తే అర్ధమవుతుంది. ఇన్నాళ్లు స్కిన్ షో కి నో చెప్పిన అమ్మడు కాస్త ఇప్పుడు స్లీవ్ లెస్ జాకెట్ తో గ్లామర్ ట్రీట్ అందిస్తుంది.అంతేకాదు అవకాశాలు కాస్త టఫ్ అవుతున్న ఈ టైం లో ఫోటో షూట్స్ తోనే కాదు గ్లామర్ రోల్స్ కూడా చేసేందుకు రెడీ అంటుందట కృతి శెట్టి. బేబమ్మ కూడా స్కిన్ షో చేసి లిప్ లాక్ సీన్స్ చేయడం మొదలు పెడితే తప్పకుండా ఆమె మళ్లీ ఫామ్ లోకి వచ్చే అవకాశం ఉంటుంది.కమర్షియల్ సినిమాల్లో హీరో పాత్రలకు ఉన్న వెయిట్ హీరోయిన్ పాత్రలకు ఉండదు. కొంతమంది హీరోయిన్స్ అయితే కేవలం పాటలకే పరిమితం అవుతుంటారు. అయితే అలాంటి ఆఫర్లు ఇక చేయకూడదని ఫిక్స్ అయ్యిందట కృతి శెట్టి.అంతేకాదు సరైన పాత్ర దొరికితే గ్లామర్ ట్రీట్ కూడా ఇచ్చేందుకు రెడీ అంటూ దర్శక నిర్మాతలకు హింట్ ఇస్తుంది. ఫోటో షూట్స్ తోనే సూపర్ అనిపించుకుంటున్న కృతి శెట్టి సినిమాల్లో గ్లామర్ రోల్స్ చేస్తే మాత్రం నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని చెప్పొచ్చు. నాగ చైతన్య కస్టడీతో తమిళ ప్రేక్షకులకు పరిచయమైన కృతి శెట్టి అక్కడ అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. ప్రస్తుతం టోవినో థామస్ తో మలయాళంలో ఒక భారీ పీరియాడికల్ సినిమా చేస్తున్న కృతి శెట్టి తెలుగులో శర్వానంద్ హీరోగా చేస్తున్న సినిమాలో నటిస్తుంది. ఈ సినిమాల రిలీజ్ తర్వాత కృతి రేంజ్ మారుతుందేమో చూడాలి. చేస్తున్న సినిమాలతో పాటుగా ఫోటో షూట్స్ విషయంలో కూడా కృతి శెట్టి తన మార్క్ చూపించాలని చూస్తుంది.

## సూపర్ స్టార్ల కొడుకుల ప్రవర్తనపై

# తమన్నా ఘాటైన వ్యాఖ్యలు

తమన్నా భాటియా 'లస్ట్ స్టోరీస్ 2' సందడి ముగిసింది. ఈ వెబ్ సిరీస్ వైఫల్యంపై సోషల్ మీడియాల్లో రకరకాల విమర్శలొచ్చాయి. ఆ సంగతి అటుంచితే.. ఇటీవలి ఓ ఇంటర్వ్యూలో తమన్నా తెలుగు స్టార్లపై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సౌత్ లో హాట్ టాపిక్ గా మారాయి.తెలుగు- తమిళం- హిందీ భాషల్లో నటిస్తున్న మేటి కథానాయికగా తమన్నాకు కెరీర్ పరమైన ఇబ్బందులేవీ లేవు. అయితే సౌత్ స్టార్లతో పని చేసినప్పుడు తన కంఫర్ట్ లెవల్ ఎలా ఉంది? అనే ప్రశ్నకు తమన్నా సమాధానమిచ్చింది. సౌత్ ఇండియన్ సూపర్ స్టార్స్ తో వారి వారసులతో పనిచేసినప్పటి అనుభవాలను తమన్నా తాజా ఇంటర్వ్యూలో షేర్ చేసింది. సౌత్ స్టార్లు తనతో ఎంతో గౌరవంగా ప్రవర్తించారని మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా వ్యాఖ్యానించారు. రామ్ చరణ్ - నాగ చైతన్య తదితర స్టార్లు సూపర్ స్టార్ల ఆలనాపాలనలో చాలా చక్కగా పెరిగారని తమన్నా అభివర్ణించారు.సెట్స్ లో సౌత్ నటీనటులు ఎలా శ్రద్ధగా గౌరవంగా ఉంటారో తెలియజేస్తూ తమన్నా కాంప్లిమెంట్లు ఇచ్చింది. నేను మెగాస్టార్ చిరంజీవి వారసుడు రామ్ చరణ్ .. నాగార్జున సర్ కొడుకు చైతన్యతోను పని చేసాను. వారంతా చాలా అందంగా పెరిగారనిపిస్తుంది. వారు చాలా మంచి ప్రవర్తన కలిగిన హీరోలు.. చాలా సంస్కారవంతులు.. చాలా గౌరవప్రదంగా ఉంటారు.. అని తమన్నా కాంప్లిమెంట్లు ఇచ్చారు. నా ఉద్దేశ్యంలో శౌర్యం ఈ దేశంలో చాలా అరుదు. కానీ నేను టాలీవుడ్ లో పనిచేసిన సమయంలో కొందరు పురుషుల్లో శౌర్యాన్ని గమనించాను. వారు చాలా ధైర్యవంతులు.. సెట్ లో ఉన్న మహిళ సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోవడంలో వారంతా మేటి. చిరంజీవి సర్ కూడా వారిలో ఒకరు.. అని తమన్నా ప్రశంసించారు. ఇతర అంశాలపైనా తమన్నా తన మనసులో మాటను వివరించారు. నేను పెద్ద స్టార్ ని అవుతానని మొదట నమ్మింది చిరంజీవి గారు అని తమన్నా వెల్లడించింది. మోజో స్టోరీపై బరా దత్ తో జరిగిన సంభాషణలో తమన్నా భాటియా ఈ వ్యాఖ్యలు చేసారు. "నువ్వు స్టార్ అవుతావు" అని నాతో చెప్పిన మొదటి వ్యక్తులలో చిరంజీవి గారు ఒకరు.ఇది నేను రామ్ చరణ్ తో పని చేస్తున్నప్పుడు కాదు.. అంతకుముందే ఆయన ఈ మాట అన్నారని తమన్నా తెలిపారు. తదుపరి సూపర్ స్టార్ రజనీకాంత్ తో కలిసి జైలర్ చిత్రంలో తమన్నా నటించారు. కేవలం ఒకరోజు పనిచేసినప్పటికీ రజనీ సర్ నా గురించి ఆలోచించి ఒక పుస్తకం కొనిచ్చారని తమన్నా గుర్తు చేసుకున్నారు. సూపర్ స్టార్లు కేవలం సూపర్ స్టార్లు మాత్రమే కాదని నేను గ్రహించాను. ఎందుకంటే వారు నిజంగా మనుషులను మనుషుల్లానే చూస్తున్నారు. లింగవివక్షకు తావే లేదని నేను భావిస్తున్నాను.. అన్నారు. తమన్నా కెరీర్ మ్యాటర్ కి వస్తే.. జైలర్ ఆగస్ట్ 10న విడుదల కానుంది. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రజనీకాంత్- మోహన్ లాల్- శివ రాజ్కుమార్- జాకీ ష్రాఫ్ తదితరులు నటించారు. అలాగే మెగాస్టార్ చిరంజీవి 'భోలా శంకర్'లోను తమన్నా నటిస్తోంది. జైలర్ తో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఢీకొంటుంది. కీర్తి సురేష్- సుశాంత్ కూడా భోలాశంకర్ లో నటిస్తున్నారు. అరుణ్ గోపీ దర్శకత్వంలో నటుడు దిలీప్ తో మలయాళ చిత్రం 'బాంద్రా'లోను నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ కొనసాగుతోంది.



## షూటింగ్‌లో

# సూపర్ స్టార్‌కి గాయాలు



బాలీవుడ్ కింగ్ ఖాన్ షారుఖ్ ఖాన్ షూటింగ్ లో ప్రమాదానికి గురి అయి గాయాల పాలు అయినట్లుగా తెలుస్తోంది. అమెరికాలోని లాస్ ఏంజిల్స్ లో ఓ సినిమా చిత్రీకరణ చేస్తున్న సమయంలో షారుఖ్ కు ప్రమాదం అయ్యిందట. ఈ ప్రమాదంలో షారుఖ్ ఖాన్ కి గాయం అయినట్లుగా సమాచారం అందుతోంది. ముక్కుకు అయిన గాయానికి వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించారట. ప్రమాదం జరగడంతో హుటాహుటిన షారుఖ్ ఖాన్ ఇండియాకు తిరిగి వచ్చారు. ప్రస్తుతం షారుఖ్ ఖాన్ ఆరోగ్యం నిలకడగా ఉందని.. ఎలాంటి ఆందోళన అక్కర్లేదు అంటూ ఆయన సన్నిహితులు మరియు బాలీవుడ్ వర్గాల వారు చెబుతున్నారు. ఏ సినిమా షూటింగ్ సందర్భంగా షారుఖ్ ఖాన్ ముక్కుకు గాయం అయ్యింది అనేది మాత్రం క్లారిటీ లేదు. షారుఖ్ అధికారికంగా ఈ విషయమై ఒక క్లారిటీ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు. అమెరికా లో షూటింగ్ చేస్తుండగా ప్రమాదం జరగడంతో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. షారుఖ్ దాదాపు దశాబ్ద కాలం తర్వాత సూపర్ హిట్ ను అందుకున్నాడు. పఠాన్ సినిమా తో ఏకంగా వెయ్యి కోట్ల వసూళ్లు దక్కించుకున్నాడు. త్వరలో జవాన్ సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అట్లీ దర్శకత్వంలో రూపొందిన జవాన్ సినిమా లో నయనతార.. విజయ్ సేతుపతి కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. సౌత్ లో జవాన్ సినిమా భారీ వసూళ్లు సాధించడం ఖాయం అనే నమ్మకంను వ్యక్తం చేస్తున్నారు.

# మత్స్యకన్యను మరపిస్తున్న మౌని



మౌనిరాయ్ పరిచయం అవసరం లేదు. కేజీఎఫ్ చిత్రంలో ఐటమ్ నంబర్ తో అదరగొట్టిన ఈ బ్యూటీని సౌత్ అభిమానులు సులువుగా గుర్తుపట్టగలరు. ముఖ్యంగా ఇన్ స్టా ఫాలోవర్స్ ఈ ట్యాలెంటెడ్ బ్యూటీ ఇచ్చే ట్రీట్ కి మైండ్ బ్లాంక్ అంటూ కామెంట్లతో విరుచుకుపడడం చాలా రొటీన్. తన తాజా ఫోటోలతో మౌని మరోసారి అభిమానులను ఉర్రూతలూగించింది. మౌని రాయ్ అందాల ప్రదర్శనకు సోషల్ మీడియాల్లో ప్రశంసలు కురుస్తున్నాయి.చీరందంలో మజా ఎలా ఉంటుందో మౌని మరోసారి తాజా ఫోటోషూట్ తో రివీల్ చేసింది. ఈ ఫోటోషూట్ వీక్షించాక.. దారి తప్పి నేలపైకి వచ్చిన మత్స్యకన్యవా? అంటూ అభిమానులు లవ్ ఈమోజీలతో విరుచుకుపడుతున్నారు.మౌని చిలుకాకుపచ్చ మిరుమిట్ల చీరలో పాక్షికంగా అందాలను ఆరబోస్తున్న తీరు హృదయాలను గెలుచుకుంది. శిల్పి ఉలి వేసి చెక్కిన అందమైన విగ్రహకన్యలా కనిపస్తున్నావంటూ కొందరు అభిమానులు ప్రశంసిస్తున్నారు.మౌని రాయ్ అన్ లిమిటెడ్ ట్రీట్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇటీవల దిశా పటానీతో కలిసి పింక్ లుక్ లో ఈ బ్యూటీ విస్మయపరిచింది. అభిమానుల్లోకి ఈ ఫోటోలు వేగంగా దూసుకెళ్లాయి. ఇప్పుడు అంతకుమించి తాజా ఫోటోషూట్ వైరల్ అవుతోంది.చిలుకాకు పచ్చ చీరలో మౌని అందాలు చూసేందుకు రెండు కళ్లు చాలవు! అంటూ అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ఫోటోలు సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్ లలో చర్చనీయాంశంగా మారాయి.ఏక్తా కపూర్ క్యుంకీ సాస్ భీ కభీ బహు థీతో టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టింది మౌని. నాగిన్ లో నటించిన తర్వాత ఎంతో పాపులరైంది. మౌని 2018లో అక్షయ్ కుమార్ గోల్డ్ చిత్రంతో బాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. గత సంవత్సరం అయాన్ ముఖర్జీ బ్రహ్మాస్త్రలో కనిపించింది. ఇటీవల జుబిన్ నౌటియాల్ తో కలిసి 'డోటరా' అనే మ్యూజిక్ వీడియోలో కూడా కనిపించింది. ప్రస్తుత కెరీర్ మ్యాటర్ కి వస్తే.. తదుపరి సైన్స్ ఫిక్షన్ హార్రర్ కామెడీ చిత్రం 'ది వర్జిన్ ట్రీ'లో సంజయ్ దత్- పాలక్ తివారీ- సన్నీ సింగ్ లతో కలిసి స్క్రీన్ స్పేస్ ను షేర్ చేసుకుంటోంది. సౌత్ లోను మౌని అవకాశాల కోసం ప్రయత్నిస్తోందని సమాచారం.

# క్యూట్ బ్యూటీ క్లీ వేజ్ షో



తెలుగు అమ్మాయి అయినా కూడా ఉత్తరాది ముద్దుగుమ్మలకు ఏ మాత్రం తీసిపోకుండా అందాల ఆరబోత చేస్తూ సోషల్ మీడియాలో సందడి చేస్తున్న ముద్దుగుమ్మ ప్రియాంక జవాల్కర్. ఈ అమ్మడు విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ట్యాక్సీవాలా సినిమా తో హీరోయిన్ గా మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. ఆ సినిమా తర్వాత ప్రియాంక జవాల్కర్ కి వరుసగా ఆఫర్లు వస్తాయని ఆశించింది. కానీ ఇప్పటి వరకు ఎస్ఆర్ కళ్యాణ మండపం మరియు తిమ్మరుసు సినిమాల్లో మాత్రమే కనిపించింది. ఆ రెండు సినిమాలు కూడా ఆమె కెరీర్ స్పీడ్ అందుకోవడంలో సహాయ పడలేదు. సినిమాల్లో ఛాన్స్ లు వచ్చినా లేకున్నా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటో షూట్స్ చేస్తూ బిజీగా ఉంది.తాజాగా మరోసారి తన క్లీ వేజ్ షో చేస్తూ కన్నుల విందు చేసింది. క్యూట్ లుక్ లో బ్లాక్ టాప్ లో క్లీ వేజ్ షో చేస్తూ కవ్వించే విధంగా చూస్తూ ఆహా అనిపించింది. గతంలో స్కిన్ షో చేసిన సందర్భంలో ఎలా అయితే ఈ అమ్మడి ఫోటోలు వైరల్ అయ్యాయో ఈ ఫోటోలు కూడా తెగ వైరల్ అవుతున్నాయి.క్లీ వేజ్ షో తో ఆకట్టుకున్న ఈ అమ్మడి యొక్క క్యూట్ ఫోటోలు చూసిన తర్వాత అయినా ఫిల్మ్ మేకర్స్ ఆఫర్స్ ఇవ్వాలని కొందరు కోరుకుంటున్నారు. తెలుగు అమ్మాయి అయినా కూడా ఉత్తరాది అమ్మాయి మాదిరిగా స్కిన్ టోన్ ఉండటంతో పాటు మంచి నటన ప్రతిభ కనబర్చింది. కనుక ఈ అమ్మడికి ముందు ముందు అయినా ఆఫర్లు వస్తాయేమో చూడాలి.

Printed, Published and Owned by AMULYA PUBLICATION & PRINTERS GRAPHICS HNO 2-19/1, DHARMASAGAR, Thatikayala,Hanumakonda, WARANGAL DIST , Telangana, 506151,Warangal, Telangana, 506151Published form Taili Ramakrishna H.NO: 2-55/5, Izzath Nagar, WS Colony, Near Ramalayam Temple, Kondapur, Serilingampally, Rangareddy 500084. Telangana. Editor. Taili Ramakrishna Cell: 8008836669. RNI NO TGTEL/25/A1015,